

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 11 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 99/ పేజీలు : 8 / వెల : రూ.5/-

నగ్రోటా మిలిటరీ స్టేషన్ వద్ద కాల్పులు.. గాయపడ్డ భారత జవాన్!



# ఓఆర్ఆర్‌పై భూసేకరణ భారం

## రాష్ట్రంపై రూ.1000 కోట్ల వరకు..

### 140 మీటర్ల వెడల్పు కావాలంటే రాష్ట్రం కూడా కొంత భరించాలి

### కేంద్ర మంత్రి ప్రతిపాదన... ఆవశ్యకత దృష్ట్యా అంగీకరించిన సీఎం

**అమరావతి** : అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)కు 70 మీటర్ల బదులు 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు ప్రాథమికంగా సమ్మతించిన కేంద్రం.. ఇందుకయ్యే వ్యయంలో రాష్ట్రం కూడా కొంత భరించాలని కోరింది. దీంతో రూ. వెయ్యి కోట్లు వెచ్చించేందుకు రాష్ట్రం సమ్మతించినట్లు తాజాగా తెలిసింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారమైనా.. ఓఆర్ఆర్ భవిష్యత్ దృష్ట్యా అంగీకరించింది. 70 మీటర్ల వెడల్పుతో 189.4 కి.మీ. మేర ఆరు వరుసలతో ఓఆర్ఆర్ నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గత డిసెంబరు 20న ఆమోదం తెలిపింది. భవిష్యత్‌లో ఓఆర్ఆర్ విస్తరణ, ఇతరాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1న కేంద్రానికి లేఖ రాసింది. మార్చి 5న సీఎం చంద్రబాబు దిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయినప్పుడూ దీని గురించి వివరించారు. దీంతో 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు గడ్కరీ సమ్మతించారు.

**రూ.వెయ్యి కోట్ల మెలిక...** తొలుత ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదించినట్లు 70 మీటర్ల వెడల్పు కాకుండా, అదనంగా మరో 70 మీటర్లు కలిపి భూసేకరణ చేస్తే.. అందుకయ్యే ఖర్చులో కొంత భరించాలని కేంద్ర మంత్రి కోరారు. చివరకు రూ.వెయ్యి కోట్లు రాష్ట్రం వెచ్చించేందుకు సీఎం అంగీకరించారు. దీంతో 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్‌కు ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలపనుంది. ఓఆర్ఆర్ నిర్మాణం నేపథ్యంలో విజయవాడ తూర్పు బైపాస్

..2వ పేజీలో

# దేశం కోసం ఏకమవుతాం

## ఉగ్రవాదంపై పోరులో అండగా నిలుస్తాం

- రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశంలో తీర్మానం
- ఆపరేషన్ సిందూర్ మన బలాన్ని, బాధ్యతను చాటింది ...గవర్నర్ అబ్దుల్ నజీర్
- మన ప్రజలను ఇబ్బంది పెడితే సహించబోమని చాటాం ...సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



**అమరావతి :** 'దేశమే ముందు.. మతాలు వేరైనా దేశం విషయానికొస్తే మనమంతా ఒక్కటే. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతావని బలం. మతాల మధ్య చిచ్చుపెట్టి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు దాయాది దేశం సహా ఎవరు కుట్రలు చేసినా ఎదురొడ్డి తీరతాం. సాయుధ దళాలకు, కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలుస్తాం, అంతా ఒక్కటై పని చేస్తాం' అని వివిధ మతాల పెద్దలు స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నవేళ కేంద్రానికి, సాయుధ దళాలకు సంఘీభావం తెలిపేందుకు శనివారం గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఉన్నతాధికారులు, వివిధ మతాల పెద్దలు పాల్గొన్నారు. దేశ రక్షణ, భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా అండగా ఉంటామని తీర్మానించారు.

**అనవసర ఉద్రిక్తతను నివారించాం...** 'పహల్గాంలో 26 మంది పర్యాటకుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదుల అనాగరిక చర్యను ప్రపంచమంతా ఖండించింది. ఆ దాడికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపైనే కచ్చితమైన దాడులు చేశాం'

..2వ పేజీలో

## దేశం కోసం కలిసి నడవాలి...

'సైద్ధాంతిక విభేదాలుండవచ్చు. కానీ, దేశం విషయానికొచ్చేసరికి కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఏకమై అడుగు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నివారణలో త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. దేశం కోసం పనిచేస్తా, చనిపోతే జాతీయ జెండా కప్పుకొనే చనిపోతానని పట్టుదలగా సైన్యంలో చేరిన మన తెలుగుబిడ్డ మురళీనాయక్.. పోరాటంలో వీరమరణం పొందాడు. భారత్ ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోదు. మన ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించబోమని ఆపరేషన్ సిందూర్‌తో మరోసారి చాటాం' అని తెలిపారు.

## యువతకు దిశానిర్దేశం చేయాలి...

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

'మత చిచ్చు పెట్టి మన దేశాన్ని విడగొట్టాలన్నదే వారి లక్ష్యం. అందులో భాగమే పహల్గాంలో అమాయకులపై దాడి. కానీ, మనది పరిణతి చెందిన దేశం. వారిలా కిందిస్థాయికి వెళ్లి ఆలోచించం. యుద్ధం కావాలని కోరుకోం. కానీ, దాడి చేస్తున్నప్పుడు ఆత్మరక్షణ చేసుకోవాల్సి వస్తుంది. మనమంతా మనుషులం, మొదట భారతీయులం అని మత పెద్దలు చాటుతున్నందుకు ఆనందంగా ఉంది. మీరంతా యువతకు అదే నూరిపోయాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. హోం మంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడారు.

# కాల్పుల విరమణ..


కాల్పుల విరమణ ప్రకటన అనంతరం శనివారం రాత్రి జమ్మూ-కశ్మీర్‌లోని శ్రీనగర్ గగనతలంలో పాకిస్థాన్ డ్రోన్లు

# పాక్ ఉల్లంఘన

## పోరును వీడేందుకు తొలుత రెండు దేశాల అంగీకారం... డీజీఎంవోల స్థాయి చర్చల్లో నిర్ణయం

- అమెరికా సహా పలు దేశాల దౌత్య యత్నాలు సఫలం
- రాత్రి పొద్దుపోయాక పరిస్థితిలో కొంత మార్పు
- డ్రోన్లతో మళ్లీ దాడులకు తెగబడిన పాక్
- పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, కశ్మీర్‌లలో బ్లాకౌట్ కొనసాగింపు
- విరమణకు ముందు పాకిస్థాన్‌లో 8 సైనిక స్థావరాల్ని ధ్వంసం చేసిన భారత్
- డ్రోన్లు, క్షిపణుల్ని విజయవంతంగా అడ్డుకున్న మన సైన్యం..కశ్మీర్లో ఏడుగురి మృతి







**దిల్లీ,** శ్రీనగర్, జమ్మూ: భారత్, పాక్ ఉద్రిక్తతలు చల్లారినట్లే చల్లారి మళ్లీ వేడందుకున్నాయి. అమెరికా, మరికొన్ని దేశాల దౌత్యంతో.. రెండుదేశాల అంగీకారంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో) స్థాయిలో రెండు దేశాల అధికారుల మధ్య చర్చలు ఫలించాయి. అయితే కాసేపటికే పాకిస్థాన్ మళ్లీ దాడులకు తెగబడింది. సరిహద్దులోని పలు ప్రాంతాలపైకి డ్రోన్లు ప్రయోగించింది. మన సైన్యం వాటిని సమర్థంగా నిలువరించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ.. సాయంత్రం 6 గంటల సమయంలో కాల్పుల విరమణపై ప్రకటన చేశారు. రెండు దేశాలు శాంతికి అంగీకరించాయని అంతకుముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు.

**బ్లాకౌట్ ఎత్తివేత.. మళ్లీ విధింపు...** కాల్పుల విరమణ ప్రకటన రాగానే పంజాబ్‌లో బ్లాకౌట్‌ను అధికారులు ఎత్తేశారు. ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించినట్లు వార్తలు రాగానే దానిని తిరిగి విధించారు. గుజరాత్, కశ్మీర్, రాజస్థాన్‌లలో బ్లాకౌట్‌ను కొనసాగిస్తున్నారు. గుజరాత్‌లోని కచ్‌లోనూ డ్రోన్లు కనిపించాయి. కశ్మీర్‌లోని నగ్రోటా వద్ద చొరబాట్లకు జరిగిన యత్నాన్ని కాల్పులతో సైన్యం వమ్ము చేసింది. దిల్లీలో శనివారం ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ. చిత్రంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠీ, వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్..

**దాయాది ప్రకటనలు పచ్చి అబద్ధం...** ఉధంపుర్, పఠాన్‌కోట్, ఆదంపుర్, భుజ్ వైమానిక స్థావరాలపై పాక్ దాడుల కారణంగా స్వల్ప నష్టం జరిగిందని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. ఆదంపుర్‌లోని ఎస్-400 రక్షణ వ్యవస్థను, సూరత్‌గఢ్, సిర్సా వైమానిక స్థావరాలను, నగ్రోటాలోని బ్రహ్మోస్ స్థావరాన్ని, దేహ్రాంగ్యారీలోని ఆయుధ సామగ్రిని, చండీగఢ్‌లోని మందుగుండు డిపోను ధ్వంసం చేశామని పాక్ చేసిన ప్రకటనలు పచ్చి అబద్ధమని స్పష్టంచేశారు. పంజాబ్, రాజస్థాన్‌లలో చెక్కుచెదరకుండా ఉన్న వైమానిక స్థావరాల తాజా చిత్రాలను ఆమె మీడియా సమావేశంలో ప్రదర్శించారు. శ్రీనగర్, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని స్థానికులు పేర్కొన్నారు. దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడింది. దీంతో భద్రతా బలగాలు, బాంబు నిర్వీర్య దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. జమ్మూలోని శంభూ ఆలయం సమీపంలోనూ పాక్ క్షిపణి శకలాలు దొరికాయి.

# కాల్పుల విరమణ.. పాక్ ఉల్లంఘన

**(మొదటిపేజి తరువాయి)** ఒప్పందం ప్రకారం.. భూతల, గగనతల, సాగరజలాల్లో అన్నిరకాల కాల్పులు, సైనిక చర్యలను రెండు దేశాలు నిలిపేస్తాయి. దీనికి పాకిస్థాన్ బేషరతుగా అంగీకరించిందని మిస్రీ తెలిపారు. 'రెండు దేశాల డీజీఎంవోలు శనివారం సాయంత్రం 3.35 గంటల సమయంలో నేరుగా మాట్లాడుకున్నారు. రెండువైపులా అన్నిరకాల సైనిక కార్యకలాపాలను నిలిపేయాలని నిర్ణయించారు. మళ్లీ వారు 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చర్చలు జరుపుతారు' అని వివరించారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఎలాంటి ముందస్తు, తదుపరి షరతులు లేకుండా, ఇతర అంశాలతో ముడిపెట్టకుండా పాక్ అంగీకారం తెలిపిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ డార్ కూడా కాల్పుల విరమణను ధ్రువీకరించారు. తాము ఎల్లప్పుడూ ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కోరుకుంటామని స్పష్టంచేశారు. కాల్పుల విరమణ అమల్లోకి రాగానే సరిహద్దులోని చాలా ప్రాంతాల్లో బ్లాకౌట్ ఎత్తేశారు.

**కొద్ది గంటల్లోనే మళ్లీ..** శనివారం రాత్రి మళ్లీ కలకలం రేగింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేశారు. శ్రీనగర్‌లో పలుచోట్ల పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను సైన్యం కూల్చేసింది. కాల్పులేమీ జరగలేదు. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాక శ్రీనగర్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంపట్ల ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్ చర్యను తీవ్రంగా ఖండించారు. పాక్ ఉల్లంఘనను కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. ఇది అత్యంత దుర్మార్గమని మండిపడింది. దీనికి పూర్తిగా పాక్‌దే బాధ్యత అని, మన సైన్యం బాధ్యతాయుతంగా స్పందిస్తూ జవాబిస్తోందని పేర్కొంది. పాక్ కూడా పరిస్థితిని సమీక్షించి తగిన తీవ్రతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికింది. ఇలాంటివాటిని బలంగా తిప్పికొట్టాలని మన సైన్యాన్ని ఆదేశించినట్లు తెలిపింది.

**8 సైనిక స్థావరాల ధ్వంసం...** శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని 8 సైనిక స్థావరాలపై భారత్ శనివారం తెల్లవారుజామున



విరుచుకుపడింది. రఫీక్, మురీద్, చక్లాలా, రహీంయార్ ఖాన్, సుక్కుర్, చునియన్. పర్సూర్, సియాల్‌కోట్ స్థావరాలపై మన యుద్ధ విమానాలు దాడులు చేశాయి. ఇందులో వైమానిక స్థావరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లు, ఆయుధ నిల్వ కేంద్రాలున్నాయి. కచ్చితమైన లక్ష్యాలతో ఈ దాడులు చేశామని, పౌర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించారు. జమ్మూలోని నియంత్రణ రేఖకు ఆవలివైపు పాక్ సైనిక శిబిరాన్ని భారత దళాలు ధ్వంసం చేశాయి. సరిహద్దులు దాటేందుకు ఉగ్రవాదులు దీనిని లాంచ్‌ప్యాడ్‌గా వాడుకుంటున్నారు. దీంతోపాటు ట్యూబ్ డ్రోన్లను భారత్‌పై ప్రయోగించడానికి వీలుగా ఇక్కడ లాంచ్‌ప్యాడ్ ఉంది. దానిని కూడా భద్రతా దళాలు ధ్వంసం చేశాయి. భారత్ దాడులను పాక్ సైన్యం అధికార ప్రతినిధి షరీఫ్ చౌధరి ధ్రువీకరించారు. తాము వాటిని అడ్డుకున్నామని తెలిపారు. భారత్ దాడుల తీవ్రతను పెంచడంతో ప్రతీకార దాడులకు 'బున్‌యాన్ అల్ మార్సోస్' (ఇనుప గోడ) పేరుతో ఎదురుదాడి చేస్తున్నట్లు పాక్ తెలిపింది. మధ్యశ్రేణి ఫతే-1 క్షిపణుల్ని ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది.

**పాక్ డ్రోన్లు, క్షిపణుల కూల్చివేత...** పాక్ కవ్వింపు చర్యలను శనివారం భారత్ విజయవంతంగా అడ్డుకుంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, ఫైటర్ జెట్లతో జమ్మూ, పంజాబ్‌లలోని పౌర ఆవాసాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు ఆ దేశం ప్రయత్నించింది. మొత్తం 26 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. శ్రీనగర్, అవంతీపోరా, ఉధంపుర్‌లలోని వైమానిక స్థావరాల సమీపంలో మెడికేర్ సెంటర్, పాఠశాల లక్ష్యంగా దాడులు చేసింది. అర్ధరాత్రి దాటాక 1.40 గంటలకు పలు హైస్పీడ్ క్షిపణులతో పంజాబ్‌లోని వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో మన స్థావరాల సమీపంలో స్వల్పనష్టం వాటిల్లిందని కర్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. దాడులనూ విజయవంతంగా తిప్పికొట్టామని స్పష్టం చేశారు.


**అదనపు డిప్యూటీ కమిషనర్ మృతి...** పాక్ ఫిరంగి గుళ్ల దాడుల్లో ఏడుగురు మరణించారు. 8 మంది బీఎస్ఎఫ్ జవాన్లు సహా పలువురు గాయపడ్డారు. చనిపోయిన వారిలో జమ్మూకశ్మీర్ అధికారి ఒకరు, బీఎస్ఎఫ్ ఎస్సై ఒకరు ఉన్నారు. పాక్ శతఘ్ని రాజౌరీలోని ఓ ఇంటిపై పడింది. ఈ దాడిలో అదనపు డిప్యూటీ కమిషనర్ రాజ్‌కుమార్ థాపా మరణించారు. ఆయన సహచరులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆర్ఎస్ పురాలో జరిగిన ఘటనలో బీఎస్ఎఫ్ ఎస్సై మహమ్మద్ ఇంతియాజ్ అసువులు బాశారు. రాజౌరీలోని పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో రెండేళ్ల చిన్నారి సహా ఇద్దరు చనిపోయారు. పూంఛ్ జిల్లాలో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో సుబేదార్ పవన్‌కుమార్, 55 ఏళ్ల మరో మహిళ మరణించారు. ఆర్ఎస్ పురా సెక్టార్‌లో మరో వ్యక్తి చనిపోయారు. నియంత్రణరేఖ వెంట ఉండే 1.10 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు.

**హరియాణాలోని సిర్సాలో పొలాల్లో పడిన రాకెట్ శకలం**

**ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం...** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్, త్రివిధ దళాల అధిపతులు, త్రిదళాధిపతి అనిల్ చౌహాన్ పాల్గొన్నారు. ఉద్రిక్త పరిస్థితులపై చర్చించారు. భవిష్యత్తులో జరిగే ఎలాంటి ఉగ్రదాడినైనా యుద్ధ కవ్వింపుగానే భావిస్తామని భారత్ స్పష్టం చేసింది. దానికి ప్రతిగా దీటుగా స్పందిస్తామని పేర్కొంది. పాక్ విమానాశ్రయాల ప్రాధికార సంస్థ శనివారం తెల్లవారుజామున 3.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తన గగనతలాన్ని మూసివేసింది. సాయంత్రం కాల్పుల విరమణ తర్వాత తెరిచినట్లు ప్రకటించింది. సరిహద్దులకు సమీపంలోని 32 విమానాశ్రయాలను భారత్ మూసివేసింది.

## ఓఆర్ఆర్‌పై భూసేకరణ భారం

**(మొదటిపేజి తరువాయి)** ప్రతిపాదనను పక్కనపెట్టారు. అయితే రాజధాని ప్రాంతాన్ని ఓఆర్ఆర్‌తో అనుసంధానించేందుకు రెండుచోట్ల లింక్ రోడ్లు (స్పర్ రోడ్స్) నిర్మాణానికి



ఎలైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపింది. గొల్లపూడి మీదుగా వచ్చే విజయవాడ పశ్చిమ బైపాస్.. కోల్‌కతా- చెన్నై జాతీయ రహదారిలో కాజా వద్ద కలుస్తుంది. అక్కడి నుంచి కొత్త లింక్ రోడ్ మొదలై 17.5 కి.మీ. ప్రయాణించి ఓఆర్ఆర్‌లో మంగళగిరి- తెనాలి రోడ్డు క్రాస్ అయ్యే చోట కలుస్తుంది. ఈ లింక్ రోడ్‌ను ఆరు వరుసలుగా నిర్మించాలని ప్రతిపాదించారు. మరో లింక్ రోడ్ కోల్‌కతా- చెన్నై హైవేలోనే గుంటూరు శివారులోని బుడంపాడు దగ్గర మొదలై 5.2 కి.మీ. ప్రయాణించి నారాకోడూరు సమీపంలో ఓఆర్ఆర్‌లో కలుస్తుంది. దీనిని నాలుగు వరుసలతో నిర్మించేలా ప్రతిపాదించారు.

**3,400 హెక్టార్లు అవసరం...** ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌కు మొదట ఆమోదం తెలిపినప్పుడు.. మొత్తంగా రూ.16,310 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఇందులో 1,702 హెక్టార్లను సేకరించేందుకు రూ.2,665 కోట్లు ఖర్చవుతుందని లెక్కించారు. 140 మీటర్ల వెడల్పుతో చేపడితే.. సుమారు 3,400 హెక్టార్లు అవసరమవుతుంది. వ్యయం రూ.5,200 కోట్ల వరకు పెరుగుతుంది. దీనిలో రూ.వెయ్యి కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సి ఉంటుంది.

## నగ్రోటా మిలిటరీ స్టేషన్ వద్ద కాల్పులు.. గాయపడ్డ భారత జవాన్!

**కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని గంటల్లోనే దుష్ట పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మరోసారి చాటుకుంది. తాజాగా జమ్ము కశ్మీర్‌తోపాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో పాక్ డ్రోన్ దాడులకు తెగబడుతోంది. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్వయంగా వెల్లడించారు.**




కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని గంటల్లోనే దుష్ట పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మరోసారి చాటుకుంది. తాజాగా జమ్ము కశ్మీర్‌తోపాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో పాక్ డ్రోన్ దాడులకు తెగబడుతోంది. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్వయంగా వెల్లడించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి అంతర్జాతీయ సరిహద్దుతోపాటు నియంత్రణ రేఖ వెంబడి అనేక ప్రాంతాల్లో పాక్ దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపుర్, శ్రీనగర్‌లలో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఈ పాక్ డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు ఎప్పటికప్పుడు ధ్వంసం చేసిన్నట్లు తెలుస్తోంది. పోఖ్రాన్‌లో, శ్రీనగర్‌లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ సమీపంలో పలు డ్రోన్లను కూల్చివేసినట్లు సమాచారం. మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పుర్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, బాడ్‌మేర్‌లలో పూర్తిగా విద్యుత్ నిలిపివేశారు. రాత్రి 8 గంటల నుండి, జమ్మూ కాశ్మీర్‌లోని అఖ్నూర్, పూంచ్, నౌషెరా, శ్రీనగర్, ఆర్ఎస్ పురా, సాంబా, ఉధంపూర్‌లలో పాకిస్తాన్ వైపు కాల్పులు జరుపుతోంది. రాజౌరిలో షెల్లింగ్ (ఫిరంగి, మోర్టార్) జరిగింది. ఉధంపూర్‌లో డ్రోన్ దాడి జరిగింది. కాల్పుల నేపథ్యంలో, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ సరిహద్దు జిల్లాల్లో బ్లాక్‌అవుట్ విధించారు. భారత సైన్యం వైట్ నైట్ కార్ప్స్ ట్వీట్ చేసింది, ఎల్‌వోసీ దగ్గర అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన, నగ్రోటా మిలిటరీ స్టేషన్ అప్రమత్తుంది. సరిహద్దు దాటి చొరబాటుకు యత్నిస్తున్న వారిని భారత సెంట్రీ గుర్తించారు. దీని తరువాత, అనుమానితుడితో కొద్దిసేపు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో సెంట్రీకి స్వల్ప గాయాలయ్యాయి. ఈ హఠాత్ పరిణామంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, చొరబాటుదారులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు భారత సైన్యం వైట్ నైట్ కార్ప్ ట్వీట్ చేసింది. ఇదిలావుంటే, ఏప్రిల్ 22 నుండి మే 10 వరకు పాకిస్తాన్ కాల్పుల్లో 5 మంది సైనికులు అమరులయ్యారు. పాకిస్తాన్ దాడుల్లో 60 మంది సైనికులు కూడా గాయపడ్డారు. అదే సమయంలో, 17 మంది పౌరులు కూడా మరణించారు. 60 మందికి పైగా గాయపడ్డారు. వీరితో పాటు రాజౌరీ అదనపు జిల్లా అభివృద్ధి కమిషనర్ (ఏడీడీసీ) డాక్టర్ రాజ్ కుమార్ థాపా కూడా పాక్ షెల్లింగ్‌లో గాయపడి, చికిత్స పొందుతూ మరణించారు.

# దేశం కోసం ఏకమవుతాం

**(మొదటిపేజి తరువాయి)** అని గవర్నర్ పేర్కొన్నారు. సాయుధ దళాలు ధైర్యం, వ్యూహాత్మకత, సంయమనంతో స్పందించాయని చెప్పారు. పాకిస్థాన్ సైనిక స్థావరాలు, మౌలిక సదుపాయాలపై ఎక్కడా భారత్ దాడి చేయలేదని గుర్తుచేశారు. అనవసర ఉద్రిక్తతను నివారించేలా, నిర్ణయాత్మకంగా 'ఆపరేషన్ సిందూర్'ను అమలు చేసిన విధానం మన బలాన్ని, బాధ్యతను ప్రదర్శించిందని ప్రశంసించారు. వీర జవాన్ల త్యాగాన్ని, అంకితభావాన్ని రాష్ట్ర ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు.





**సంఘటిత శక్తిని చాటతాం...** 'మన సమైక్యతను దెబ్బతీయడానికే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం దేశాలు 55 ఉంటే భారత్‌లో ఉన్న స్వేచ్ఛా వాతావరణం ఎక్కడా లేదు. భారతీయులమని మాకు గర్వంగా ఉంది. మేమంతా దేశానికి మద్దతిస్తాం' అని సమావేశంలో పాల్గొన్న ముస్లిం మతపెద్దలు చెప్పారు. 'మతోన్మాదంతో దేశంలో అశాంతి, హింసను సృష్టిస్తూ అమాయకులను పొట్టనబెట్టుకునే ముష్కరులను హింసతోనైనా సరే ఎదుర్కోవాలి. మనలో విద్వేషాలు రెచ్చగొట్టి, విడగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ధర్మయుద్ధం చేసి గెలవాలి' అని హిందూ మత పెద్ద అన్నారు. మన మత సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కొనసాగించాలని, శాంతి కోసం అందరు దేవుళ్లనూ ప్రార్థిద్దామని క్రైస్తవ మత పెద్ద అన్నారు. సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు అండగా మనమంతా జాతీయ రక్షణ నిధి (ఎన్‌డీఎఫ్)కి విరాళాలిద్దామని సిక్కు మతపెద్ద సూచించారు. విద్రోహ శక్తుల అంతు చూస్తున్న సైన్యానికి కులమతాలకు అతీతంగా మద్దతుగా ఉంటామని బౌద్ధ సమాజ ప్రతినిధి చెప్పారు. ఉగ్రవాద వ్యతిరేక పోరుపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయొద్దని గుజరాతీ సమాజ్ ప్రతినిధి కోరారు.

## అట్టహాసంగా ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు..

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రిస్టినా పిస్కోవా

**72వ మిస్ వరల్డ్ పోటీలు శనివారం (మే 10) సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభమైనాయి. గచ్చిబౌలి వేదికగా కన్నుల పండుగ ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. 110 దేశాల కంటెస్టెంట్లు..**

**హైదరాబాద్, మే 10:** హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు శనివారం (మే 10) సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభమైనాయి.



గచ్చిబౌలి వేదికగా కన్నుల పండుగ ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. 110 దేశాల కంటెస్టెంట్ల పరిచయ కార్యక్రమం ఈ రోజు జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇక మిస్ వరల్డ్ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిస్కోవా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎస్ రామకృష్ణారావు, బీజేపీ జితేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఇతరులు హాజరైనారు. కాగా భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలకు సీఎం రేవంత్ రెడ్డి దూరం ఉన్నారు. ఆయన ఈ రోజు మిస్ వరల్డ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకావల్సి ఉండగా చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక మిస్ వరల్డ్ పోటీలు మే 10 నుంచి మే 31 వరకు దాదాపు 22 రోజుల పాటు జరగనున్నాయి. హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. దాదాపు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొనవల్సి ఉండగా.. ఇప్పటి వరకు 111 మంది అందగత్తెలు మాత్రమే మహా నగరానికి చేరుకున్నారు. కాగా వరుసగా రెండోసారి ఈ పోటీలు భారత్‌లోనే జరుగుతుండటం విశేషం. గతేడాది మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ పోటీలు ముంబైలో జరిగాయి.

## చల్లని కబురు.. నేటి నుంచి వరుసగా మూడు రోజులు తొలకరి జల్లులు..!

**రాష్ట్ర వాసులకు వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో ఎండల్లో అల్లాడిపోతున్న జనాలకు ఉపశమనం కలగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు చిరుచల్లులు కురవనున్నాయి. ఈ మేరకు వాతావరణ కేంద్రం వెల్లడించింది..**

**హైదరాబాద్, మే 10:** తెలంగాణ రాష్ట్ర వాసులకు వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో ఎండల్లో అల్లాడిపోతున్న జనాలకు ఉపశమనం కలగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు చిరుచల్లులు కురవనున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం (మే 10) ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో వాతావరణ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక ఇవాళ కూడా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఈ సారి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ ఈ రోజు వెల్లడించింది. ఎప్పుడూ జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు ఈ ఏడాది 4 రోజులు ముందుగానే ఎంట్రీ ఇవ్వనున్నాయి. దీంతో ఇప్పటికే మండే ఎండలతో అల్లాడిపోతున్న జనాలకు కాస్త ముందుగానే ఉపశమనం లభించినట్లైంది. పైగా ఈ ఏడాది సగటు కంటే కాస్త ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో పంటలు కూడా సమృద్ధిగా పండి నిత్యవసరాల ధరలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధిక పంటల దిగుబడితో ఏడాదంతా శుభ్రప్రదం కావాలని రైతులు కోరుకుంటున్నారు.




## పదో తరగతి అర్హతతో రైల్వేలో భారీగా ఉద్యోగాలు..

ఎంపిక ఎలా ఉంటుందంటే?

**దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. పదో తరగతితోపాటు ITI అర్హత కలిగిన వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు ఆన్‌లైన్ దరఖాస్తులను మే 11, 2025వ తేదీలోపు సమర్పించాల్సి ఉంది. అయితే తాజాగా ఈ గడువును..**




దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వే శాఖ గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ పోస్టులకు టెన్త్, ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు ఆన్‌లైన్ దరఖాస్తులను మే 11, 2025వ తేదీలోపు సమర్పించాల్సి ఉంది. అయితే తాజాగా దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు ఆర్ఆర్‌బీ ప్రకటించింది. దీంతో మే 19, 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లభించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు గడువు తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

## బహుళ ప్రయోజన గోదామును ప్రారంభించిన
# మంత్రి సత్యకుమార్ యాదవ్

**రైతులకు మౌలిక వసతుల కల్పనపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి**

**ధర్మవరం మే 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన బహుళ ప్రయోజన గోదామును





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడింది. ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ, ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన వేదికగా మారుతుంది అని తెలిపారు. అంతేకాకుండా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా రైతుల సాధికారతకు, రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో, అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ప్రజా మరుగుదొడ్లు




**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** పట్టణం లో బస్టాండ్ కూడలి మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర అవస్థలు పడుచున్నారు. బస్టాండ్ నందు ప్రయాణికులు మూత్రశాలకు వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదు. ఐతే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గ్రామ పంచాయతీ వారు మేదరదొడ్డి కి వెళ్ళే దారిలో స్వేచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఐతే వీటిని ఉపయోగం లోకి తేవడం లో అధికారులు విఫలమయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజా మరుగుదొడ్లను వినియోగం లోకి తేవాలని ప్రయాణికులు అంటున్నారు.

# ఈ స్టాంపుల కొరతను తీర్చండి

**ఈ స్టాంపులను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజల డిమాండ్**


**ఆలూరు (రూరల్) మే 10 సూర్య న్యూస్:** పొలాల మరియు భూముల ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లలో ఎంతో కీలకంగా ఉన్న రిజిస్ట్రేషన్ ఈ స్టాంపు ల కొరతను తీర్చాలని




స్టాంపులను వినియోగిస్తున్న వినియోగదారులు అంటున్నారు. అలాగే ఈ స్టాంపుల కొరత ఏర్పడడంతో ఈ స్టాంప్ వెండర్లు ఉన్న కొద్దిపాటి ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని దీనివల్ల ధనికులు అధిక మొత్తంలో లావాదేవీలను జరిపేవారు ఈ స్టాంపులను ఎంత రేటుకు అయిన కొంటారని అదే లేనివాడు చిన్నచితక ఇంటి స్థలం తీసుకున్న సాధారణ వినియోగదారుడు అంత ఎక్కువ రేటు ఉన్న ఈ స్టాంపును ఎలా తీసుకోగలరని చిన్నపాటి వ్యవహారాలు నడిపే వినియోగదారులు అంటున్నారు. అంతేకాకుండా ఉన్న ఈ స్టాంపులను కూడా పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మాత్రమే విక్రయిస్తున్నారని సామాన్య ప్రజలు వెళితే వాటిని విక్రయించకుండా అధిక ధరలకు విక్రయిస్తూ అందిన కాటికి దోచుకుంటున్నారని ఈ స్టాంపు వెండర్లపై కొందరు ఆరోపణలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కృత్రిమంగా ఈ స్టాంపు కొరతను సృష్టించారా లేదా అన్నది తెలియకుండా ఉందని ఇదే అదునుగా చూసుకుని ఈ స్టాంపు వ్యాపారస్తులు మాత్రం వాటిని అందిన కాటికి అమ్ముకుంటూ పబ్బం గడుపుతున్నారని స్థానికంగా నియోజకవర్గ కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్నా కూడా ఈ స్టాంపు కొరత వల్ల ప్రజల వినియోగదారుల రిజిస్ట్రేషన్లు జరగటం లేదని దీనిపై సంబంధిత సబ్ రిజిస్టార్ చర్యలు తీసుకోవాలని ప్రజలు వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ రిజిస్ట్రేషన్ల కొరతను తీర్చి అధిక రేట్లకు అమ్ముకోకుండా ఈ స్టాంపులను తిరిగి యధావిధిగా మార్కెట్లో దొరికేలా చూడాలని ఉన్నతాధికారులకు ప్రజలు కోరుకుంటున్నారు.

## వీర జవాన్ చిత్రపటానికి...
# మాలగుండ్ల శంకర్ నారాయణ నివాళి

**గోరంట్ల మే 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కల్లితండా గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ పాక్ దాడుల్లో మరణించిన విషయం తెలిసిందే. శనివారం మాజీ



మంత్రి శంకర్ నారాయణ వారి ఇంటికి వెళ్లి జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మురళీ నాయక్ మృతి చాలా బాధాకరమని అన్నారు. అనంతరం వారి తల్లిదండ్రులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బోయ మంగమ్మ, స్థానిక సర్పంచ్ నర్సిరెడ్డి, పాటూరి శంకర్ రెడ్డి, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ :కన్నా వెంకటేష్

**ధర్మవరం మే 10 సూర్య న్యూస్**



పట్టణ చెందిన కన్నా వెంకటేష్ మాట్లాడుతూ రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా కేశవ నగర్ లో సమాజ సేవకులు కేతా లోకేష్ సహకారంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది ఇప్పటికే ఇది మూడో సంవత్సరం ఇలా చేయడం చాలా సంతోషం ఇవి కాకుండా అన్నదాన కార్యక్రమలు రక్తదాన శివరాలు అభాగ్యులకు ఆర్థిక సహాలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాము భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని



చేస్తామని సందర్భంగా తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలంలో ఈ కార్యక్రమం చేయడం చాలా మంచి సంతోషమని తెలియజేశారు సమాజ సేవకులు కేతా లోకేష్ మాట్లాడుతూ ఈ రోజు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవం సందర్భంగా నా వంతుకు కేశవనగర్ లో ఈ యొక్క కార్యక్రమం సహకారం అందించడం జరిగింది ట్రస్టు సభ్యులు చేస్తున్న సేవలు గుర్తించి ఈ రోజున నా వంతు సహకారం




అందించడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో నా వంతు సహకారాలు అందచేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత సమాజ సేవకులు కేతా లోకేష్, రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్, ఉమేష్, హరికృష్ణ,చంద్రశేఖర్, ఉదయ్ కుమార్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐ డి ఎ ఆధ్వర్యంలో
# జాతీయ లిపిడ్ దినోత్సవం

**లిపిడ్ ప్రొఫైల్ ను మీ గుండె రిపోర్ట్ కార్డ్ గా భావించండి డా అడ్డాల**

**కాకినాడ బ్యూరో మే 10సూర్య న్యూస్ :** స్థానిక టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన జాతీయ లిపిడ్ దినోత్సవం సంధర్భంగా ప్రముఖ గుండె సంబంధ వ్యాధుల




వైద్య నిపుణులు డా ఆదినారాయణ చే ప్రజలకు వైద్య పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా డా. ఆదినారాయణ మాట్లాడుతూఅధిక కొలెస్ట్రాల్ మరియు లిపిడ్ల వల్ల హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి ఈ రోజు ప్రజలకు కొలెస్ట్రాల్ మరియు లిపిడ్ల గురించి అవగాహన కల్పించి వాటిని నియంత్రించుకోవడానికి ప్రోత్సహించడం చాలా అవసరమని అన్నారు. 19 ఏళ్లలోపు పిల్లలు మరియు టీనేజర్ల మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిలు 170 ఎం జి /డి ఎల్ కంటే తక్కువగా ఉండాలని 20 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలు 200 ఎం జి /డి ఎల్ కంటే తక్కువగా ఉండాలని పురుషులలో ఎల్ డి ఎల్ (చెడు కొలెస్ట్రాల్) 100 ఎం జి /డి ఎల్ కంటే తక్కువగా మరియు స్త్రీలలో 50 ఎం జి /డి ఎల్ కంటే ఎక్కువగా హెచ్ డి ఎల్ (మంచి కొలెస్ట్రాల్) ఉంచడం వల్ల మీ గుండెను రక్షించడంలో చాలా సహాయపడుతుందని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" జాతీయ లిపిడ్ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 10వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఈ రోజును కొలెస్ట్రాల్ మరియు లిపిడ్ సంబంధిత రుగ్మతల గురించి అవగాహన కల్పించడానికి కేటాయిస్తారనిఈ జాతీయ లిపిడ్ దినోత్సవం నాడు భయంతో కాకుండా శ్రద్ధతో మనల్ని ముందుకు నడిపించే మన హృదయం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఆరోగ్యకరమైన కొవ్వులు (అవోకాడోలు, గింజలు, ఆలివ్ నూనె) తినడం మద్యం మరియు ధూమపానం మానేయడం చేయాలనిలిపిడ్ ప్రొఫైల్ను మీ గుండె రిపోర్ట్ కార్డ్గా భావించి మంచి ఆరోగ్యం తో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు టీమ్ ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో పశువు దగ్ధం

**మహానంది మే 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బుక్కాపురం గ్రామానికి చెందిన రైతులు ఈశ్వరయ్య, సూరి, రవి, ప్రసాదుల విత్తనం పసుపు అల్లినగరం గ్రామం



సమీపంలో విద్యుత్ కార్యాలయం ఎదురుగా మండే పోసుకొని పైన ఆకు కప్పుకొని భద్రపరచుకున్న విత్తనం పసుపు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని రైతులకు తీవ్ర నష్టం కలిగింది. నిప్పు అంటుకున్న పసుపును స్థానికులు గమనించి రైతులకు, ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వగా నిప్పు అనుకున్న పసుపును ఆర్పి వేయడం జరిగింది. సంబంధిత రైతులు గత కొద్ది రోజుల క్రితమే రెండు నుంచి మూడు లక్షలు మేర పెట్టుబడి పెట్టి విత్తనపసుపును కొనుగోలు చేసినట్టు తెలిపారు.

# ఆర్డీటీకి అన్నివిధాలా అండగా ఉంటాం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం మే 10 సూర్య న్యూస్:** రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీ సేవలు స్ఫూర్తిదాయకం అని, పేదప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ , మంత్రి పయ్యావుల కేశవ్ తో కలసి అనంతపురంలో ఆర్డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్డీటీ సంస్థ గత కొన్నేళ్లుగా అందిస్తున్న సేవలపై విశదంగా చర్చించారు. కరువు, పేదరికం ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల సాధికారత, ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సేవలు కొనసాగుతుండడం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి ఇటీవల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాసిన లేఖ విషయాన్ని గుర్తుచేశారు. ఆ లేఖలో ఎఫ్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం ఆర్డీటీ సంస్థకు మద్దతుగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఆర్డీటీ సంస్థను "ప్రైయర్ అప్రూవల్ కేటగిరీ" నుంచి తొలగించాల్సిన అవసరాన్ని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ఎఫ్సీఆర్ఏ అనుమతుల కొరకు అవసరమైన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి త్వరితగతిన పంపించాలని మాంచో ఫెర్రర్ మంత్రులు కోరారు. ప్రజాసంక్షేమానికి ఉపయోగపడే పనులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు.

## రావులపాలెం గ్రామ దేవత ఆకులమ్మ జాతర
# మహెూత్సవ ఏర్పాట్లు పూర్తి

**రావులపాలెం మే 10 సూర్య న్యూస్:** రావులపాలెం గ్రామంలో సంత మార్కెట్లో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ ఆకులమ్మ తల్లి ఆలయం వద్ద ఆదివారం రాత్రి జాతర మహెూత్సవాన్ని



ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొలుగూరి మునిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలయ అర్చకులు మాగాపు బ్రహ్మేశ్వర శర్మ (సూరిబాబు)మాట్లాడుతూ, ఆదివారం రాత్రి జరిగే ఆకులమ్మ తల్లి జాతర సందర్భంగా సాయంత్రం అమ్మవారికి చిన్నారులచే కాగడాలు వేయించడం వల్ల అమ్మవారి దయవల్ల చిన్నారులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. అలాగే జాతర మహెూత్సవ నిర్వహించడం వల్ల గ్రామం, పరసర ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సోమవారం ఉదయం అమ్మవారికి పసుపు కుంకాలు, చీర,చారెలు చలిమిడి పానకాలు, నైవేద్యాలు సమర్పించడంవల్ల అమ్మవారి కృప కటాక్షాలు కలుగుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి వెంకటరెడ్డి, మండా కృష్ణారెడ్డి,వీరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలలో లీడర్లు చేతివాటం..!

**ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన సంఘమిత్ర పై విజిలెన్స్ విచారణ చేయాలి - గీత**

**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామపంచాయతీ లో శ్రీరామ పోదుపు సంఘం ఐడి నెంబర్ 011038120090101009 అనే కోడ్ తో 01 అక్టోబర్ 1999 లో ప్రారంభమైనది. అప్పటి నుండి గ్రూపు అకౌంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుంగనూరు బ్రాంచ్ నందు ఉండేది. ఐతే గతం లోనే అప్పటి గ్రూపు లీడర్లు ఇద్దరూ గ్రూపు డబ్బులు మొత్తం స్వాహా చేసి అప్పట్లోనే సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పుంగనూరు నుండి వన్ టైం సెటిల్మెంట్ కు నోటీసులు వచ్చాయి. అప్పుడు గ్రూపు లో గల సమస్యల పై సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం 2019 లో ఆడిట్ రిపోట్లు అడగగా అవన్నీ వద్దని,తిరిగి గ్రూపును ప్రారంభించి గ్రూపు తరపున ఒక బుక్ కీపర్ ను ఏర్పాటు చేసుకుని ఇండియన్ బ్యాంకు చౌడేపల్లి శాఖలో 6809198385 అనే అకౌంట్ ద్వారా లావాదేవిలు జరుపుతున్నామని,ఒక సారి 70,000 రూపాయలు బ్యాంకు లింకేజి తీసుకొని తిరిగి చెల్లించామని,ఆ తర్వాత జులై 2022లో సదరు బ్యాంకు లో 9.90 లక్షలు బ్యాంకులింకేజి క్రింద లోన్ తీసుకున్నామని,ఐతే సంఘం లో వసూలు చేసిన డబ్బులు ఏదైతే ఉందో దాన్ని గ్రూపు లీడర్లు ఇద్దరూ పంచుకు తిన్నామని,ఎంత డబ్బులైతే మేము గ్రూపు లీడర్లు తిన్నామో,ఆ మొత్తం మొదటి లీడరు,రెండవ లీడరు వద్ద వసూలు చేసి 31 జనవరి 2025 లోగా చెల్లిస్తామని మినిట్స్ పుస్తకములో రాయడం జరిగింది,రెండవ లీడర్ మినిట్స్ పుస్తకము తీసుకొని వెళ్ళిన



తర్వాత సదరు మినిట్స్ పుస్తకం లో ఇరికించి మొదటి లీడరే కట్టాలని మొదటి లీడర్ పైనే అభియోగం మోపుచున్నారు. ఐతే సదరు లెక్కలు తప్పిదాలు మొదటి లీడరు,రెండవ లీడరు ఇద్దరు కట్టించాల్సిన చోట మొదటి లీడరు పైనే అభియోగం మోపడం జరిగింది. ఈ మినిట్స్ ఇరికించి రాసిన వారి పై విచారణ చేసి వారి పై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని మొదటి గ్రూపు లీడరు తెలిపింది. కావున ఉన్నతాధికారులు దీనిపైన సమగ్ర విచారణ చేసి నిజానిజాలు రాబట్టి ఎవరెవరైతే గ్రూపు లీడర్లు స్వాహా చేశారో 1999 నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం జరిగిన ఆడిట్ రిపోర్టర్ల ఆధారంగా స్వాహ చేసిన ప్రతి గ్రూపు లీడర్ల పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రస్తుత మొదటి లీడర్ కోరడమైనది. అంతే కాకుండా ప్రతి గ్రూపుకు లోన్ పెట్టాలంటే సంఘమిత్రకు ఇంతచెల్లిస్తేనే లోన్లు పెడతామని చెప్తుంది. సంఘమిత్ర కూడా ఇందులో ప్రధాన కర్తవ్యం నిర్వహించడం జరిగిందని, అంతే కాకుండా సంఘమిత్ర నెలసరి గౌరవ వేతనం ఎంతని, ఆవిడ ఎలా సుమారు తొంబై లక్షలుశపెట్టి ఇంటి నిర్మాణం చేసిందో కాస్త తెలియజేయాలని, సంఘమిత్ర ఆదాయానికి మించి ఆస్తులు ఎలా సంపాదించినదని మొదటి లీడర్ ఉత్తరాది గీత డిమాడ్ చేశారు, ఈ మధ్య సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సమాచారం అడిగారని తప్పుడు సమాచారం ఇచ్చిన ఏపియం పైన కూడా పరివేక్షణా లోపం ప్రకారం శాఖాపరమైన చర్యలం తీసుకోవాలని ఉత్తరాది గీత డిమాండ్ చేశారు.

# ఆలూరు అభివృద్ధి తన లక్ష్యం

**కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం:ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**రాయలసీమ కోఆర్డినేటర్ మే 10 సూర్య న్యూస్** ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి తన యొక్క లక్ష్యమని, వైఎస్ఆర్సిపి కార్యకర్తల సంక్షేమమే తన ముఖ్యమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. శనివారం సూర్య న్యూస్ తో ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తాను నియోజకవర్గంలోని మండలాల్లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో వైసిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. 2029 లో జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడమే తమ ముఖ్య లక్షమన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం హామీలను నెరవేర్చి చరిత్ర సృష్టించాడన్నారు. దేశంలోనే గ్రేటర్ ముఖ్యమంత్రిగా గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచాడని కొనియాడారు. తిరిగి ముఖ్యమంత్రిని చేయడం కోసం రాష్ట్ర ప్రజలు తహతహలాడుతున్నారన్నారు

## శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**పామిడి మే10 సూర్య న్యూస్** శని త్రయోదశి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటు వంటి భోగేశ్వర దేవాలయం నందు నవగ్రహ విగ్రహాలకు ఈవో కిష్టయ్య ఆలయ ప్రధాచకుడు రామేశ్వర స్వామి ఆధ్వర్యంలో వేకువ జామున ఐదు గంటల నుండి నవ గ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పౌర్ణమి కి ముందు వచ్చే త్రయోదశి పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు ఎందుకంటే శని త్రయోదశి రోజున నవగ్రహ విగ్రహాలకువ తైలములతో రుద్రాభిషేకం చేసినందున శ్రీ త్రైసు రాజు నవగ్రహాలు దర్శించుకుంటే ఎటువంటి ఆపదలో ఉన్న తొలగిపోయి అదృష్టవంతులు అవుతారని భక్తుల విశ్వాసం నమ్మకం ని ప్రధాన అర్చకులు తెలియజేశారు.

### ఆర్మీ జవాన్ మురళి నాయక్ వీరమరణం

## తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**38 వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి**




**నంద్యాల మే 10 సూర్య న్యూస్** భారత్ సరిహద్దు ప్రాంతంలోని జమ్మూ కాశ్మీర్ బోర్డర్ వద్ద భారత్ పాకిస్తాన్ జవాన్ల మధ్య జరుగుతున్న కాల్పులలో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా కు చెందిన మురళి నాయక్ వీరమరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని 38 వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ యుద్ధ వాతావరణ క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ సైనికులను దీటుగా ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కు జోహార్లు తెలుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన మురళి నాయక్ కు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

### నూతన ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం

## ప్లాటిట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం

**జగంపేట మే 10 సూర్య న్యూస్:** స్థానిక గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సదుపాయాల సంస్థ



ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం నూతన ఇండస్ట్రియల్ పారిశ్రామిక భవనం ( ప్లాటిడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) శంకుస్థాపన కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సభాధ్యక్షుడిగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన



రామరాజు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపడానికి 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం జరుగు తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అందులో భాగంగా మొట్టమొదటిగా జగ్గంపేట నియోజకవర్గం పారిశ్రామిక భవనం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ భవనంలో మొట్టమొదటిగా ఐటీ ఐ ప్రో సర్వీసెస్ ఏర్పాటు చేయడానికి గోనాడ గ్రామానికి చెందిన నీలం అచ్యుత ముందుకు వచ్చారని 200 మంది వరకు ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. చైర్మన్ మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని సీనియర్ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేటలో పారిశ్రామికంగా అభివృద్ధి జరిగి పలు పరిశ్రమలు రావడంతో పలువురికి ఉపాధి దొరుకుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ బి పద్మజాదేవి, డిప్యూటీ జోనల్ మేనేజర్ బి. రాధామణి, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, అడపా భరత్ బాబు, కన్నబాబు, అత్తులూరి నాగబాబు, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, ఘాజింగం సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మేనేజర్ బి కృష్ణవేణి, అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్, జగ్గంపేట గండేపల్లి ఎమ్మార్వో రమేష్, ఆర్ శ్రీనివాస్, జగ్గంపేట ఎండిఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో శనివారం వైద్యానికి సెలవు

**వైద్యాధికారులు లేకపోవడంతో నిర్మానుషంగా ఉన్న ఆరోగ్య కేంద్రం ఇన్ సెట్...రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**రుద్రవరం మే 10 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రెండో శనివారం వైద్య సేవలకు సెలవని వైద్య సేవల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలు వెలుతిరిగి పోవలసిన దుస్థితి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ,12 మంది వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు ఉంటూ వైద్య సేవలను ప్రజలకు అందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా శనివారం ఒక వైద్యాధికారి ఫ్యామిలీ ప్రోగ్రాం కు వెళ్లగా, మరో వైద్యాధికారి గత కొన్ని రోజులుగా సెలవులో ఉన్నారు. శనివారం వైద్య సేవల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గ్రామస్తులకు కేవలం ఒక స్టాఫ్ నర్సు, కట్లు కట్టే సిబ్బంది ఒకరు మాత్రమే ప్రజలకు వైద్య సేవలను అందించారు. వైద్యాధికారులు లేకపోవడంతో ఆరోగ్య కేంద్రానికి చికిత్సలు చేయించుకునేందుకు వచ్చిన గ్రామస్తులు వెనుదిరిగి స్థానికంగా ఉండే ఆర్.ఎం.పి వైద్య కేంద్రాలకు పోయి డబ్బులు ఇచ్చి చికిత్సలు చేయించుకోవాల్సిన దుస్థితి




ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. కొన్ని రోజులుగా సిబ్బంది ఇక్కడ వైద్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలను అందించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించాలని కోరుతున్నారు.



**దీనిపై స్థానిక వైద్యాధికారి శివమోహన్ ను వివరణ:-** రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు.సూపర్వైజర్లు అంతా పనిలో ఉన్నారు. కొందరు సెలవులో ఉన్నారు. ఈరోజు రెండో శనివారం పబ్లిక్ హాలిడే అంతే. అని వివరణ ఇచ్చారు

## ధర్మవరం కవి నక్కల వెంకటేశుకు ఘన సన్మానం

**ధర్మవరం మే 10 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన కవి నక్కల వెంకటేష్ కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి డైరెక్టర్ ఆఫ్ ఆర్ట్ స్టూడెంట్స్ కల్చరల్ అఫైర్స్



ఆధ్వర్యంలో నిర్వహించిన మన పల్లె జానపద జాతర అనే కార్యక్రమం లో కవి నక్కల వెంకటేష్ కు తన జానపద గేయాలను ఆలపించిన పిదప జానపద కళా వేదిక అధ్యక్షులు తిరుపతి అరవ జయపాల్ చేతులమీదుగా జ్ఞాపిక తో పాటు దృశ్యాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్కల వెంకటేష్ మాట్లాడుతూ తన చిన్నతనం నుంచే జానపద గేయాలను ఆలపించేవాడని, నేడు మరుగున పడిపోతున్న పల్లె జానపద గీతాలు ను ప్రజల్లోకి తేవడానికి నేటి సమాజంలో ఇలాంటి కవుల ప్రశంసలు అందుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతిలో ఇటువంటి అవకాశం నాకు ఇవ్వడం ఎంతో సంతృప్తికరంగా, ఆనందదాయకంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు నక్కల వెంకటేశును అభినందించారు.

## గురుదేవ్ లో విశ్వ వీక్షణ అదుర్స్

**విద్యార్థులకు అపార విజ్ఞానం సమకూర్పు**

**చర్ల మే 10 సూర్య న్యూస్:** ఆవిష్కార్ వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 7, 8, 9తేదీల్లో ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం (స్పేస్ సైన్స్) పై అవగాహన కల్పించుటకు శ్రీకాంత్ పంజాల



(యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా – యుఎస్ఏ) మన గురుదేవ్ విద్యాలయానికి వచ్చి వర్క్ షాప్ నిర్వహించారు. వీరు ఆధునిక టెలిస్కోప్ ద్వారా గ్రహాల గమనం, గురు గ్రహం స్టార్ మ్యాపింగ్ మొదలైన స్పేస్ అద్భుతాలను పరిచయం చేశారు. ఈ మూడు రోజుల వర్క్ షాప్ లో మొదటి రోజు మూన్ మ్యాపింగ్, విశ్వం పుట్టుక, గ్రహాల గమనం, స్పేస్ మెషిన్ల గురించి సమగ్ర విశ్లేషణ చేశారు. అదేరోజు సాయంత్రం చంద్రుడిని టెలిస్కోప్ ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు చూపించారు. రెండవ రోజు స్టార్ మ్యాపింగ్ ను విద్యార్థులచే తయారు చేయించారు. మూడవ రోజు సన్ డైల్ తయారు చేయించి, సాయంత్రం గురు గ్రహం చంద్రుడిని టెలిస్కోప్ ద్వారా చూపించారు. ముగింపు కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ, సబ్ ఇన్స్పెక్టర్ నర్సిరెడ్డి పాల్గొని ఇంత చక్కటి కార్యక్రమం చేయటం అభినందనీయమని పిల్లల్లో సృజనాత్మక శక్తి పెరగటానికి , వారి ఆలోచనల్లో శాస్త్రీయత పెరగటానికి ఎంతో దోహద పడతాయని తెలియజేశారు. మూడు రోజుల పాటు తమ విలువైన సమయాన్ని కేటాయించి మన గురుదేవ్ విద్యాలయంలో ఇంత జ్ఞానదాయకమైన వర్క్ షాప్ నిర్వహించి నందుకు శ్రీకాంత్ పంజాలను ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్స్ ఎంవి. సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలింపు..!


**స్పందించని అటవీ శాఖ అధికారులు..!**

**మహానంది మే 10 సూర్య న్యూస్** మహానంది ఫారం సమీపంలోని పాలేరు వాగులో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. పాలేరు వాగు నుంచి ఇసుక తరలిస్తూ, వాగు ఆనవాళ్లు లేకుండా ఇసుకను తోడేస్తున్నారని తెలిపారు. అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే, కనీసం స్పందించని స్థితిలో అటవీ శాఖ అధికారులు ఉన్నారని, ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా మహానంది అడవి శాఖ అధికారులు, ఇసుక అక్రమ రవాణాపై, స్పందించకుంటే వాగు కనుమరుగు అయిపోయి, భూగర్భ జలాలు అడుగంటి, జీవకోటికి నీరు దొరకని పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉంది. ఇప్పటికైనా మహానంది అటవి శాఖ అధికారులు, పాలేరు వాగులో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను, అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

### సమాజ సేవలో

## శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ

**రావులపాలెం మే 10 సూర్య న్యూస్:** పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రావులపాలెం గ్రామంలో తమ వంతు సహాయంగా మేము ఉన్నామంటూ ముందుకు వస్తున్న



సేవా సంస్థ శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రావులపాలెం గ్రామానికి చెందిన ఆకుల లోవరాజు (జర్నలిస్టు)మోటార్ సైకిల్ యాక్సిడెంట్ జరిగి కుడి కాలికి తీవ్ర గాయాలు అవ్వడంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో కాలికి రెండు మూడు చోట్ల ఆపరేషన్ జరిగి చికిత్స పొందుతున్నాడు అయితే లోవరాజుకు ఆర్థిక సాయం చేసేందు శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ స్పందించి శనివారం సాయంత్రం సంస్థ సభ్యులు రూ 12500/- పన్నెండు వేల ఐదువందల రూపాయలు చెక్ ను లోవరాజు పెదనాన్న పెద్దమ్మ గండు నాగేశ్వరరావు వెంకటలక్ష్మికి అందజేశారు ఈ సందర్భంగా సేవా సంస్థ సభ్యులకు లోవరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గొలుగూరి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి(సతీష్), పడాల సోమిరెడ్డి, వెలగల సత్యనారాయణరెడ్డి,బొక్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ భాస్కర్ థియేటర్లో సమస్యల నెలవు

**బయట ఏసీ బోర్డు...లో పలికెళ్లితే ఫ్యాన్ లే దిక్కు**

**బూర్గంపాడు మే 10 సూర్య న్యూస్ :** భద్రాచలం పట్టణంలోని ఏషియన్ ఉదయ భాస్కర్ సినిమా హాల్ లో సమస్యలు తాండవిస్తున్నాయని సినిమా ప్రేక్షకులు శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సినిమా థియేటర్లో అసౌకర్యాల నడుమ థియేటర్ నిర్వహణ ఉందని, పేరుకు మాత్రమే ఏసీ, లోపలికి పోతే ఉక్కపోతే అంటూ సినిమా ప్రేక్షకులు మండిపడ్డారు. ఎటువంటి సౌకర్యాలు లేకుండా ప్రేక్షకులను దోచుకుంటున్న యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డొంకన చంద్రశేఖర్ మాట్లాడుతూ... తాను కుటుంబ సభ్యులతో ఆన్లైన్లో టికెట్ బుక్ చేసుకుని సినిమా థియేటర్ కి వెళ్లగా థియేటర్లో ఏసీ పనిచేయదు, సరైన ఫ్యాన్లు లేవు చెప్పుకోవటానికే సిగ్గు చేటుగా ఉందని, ఇలాంటి థియేటర్ కి ఎందుకు వచ్చానా అని బాధపడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన మూత్రశాలలు లేవు, త్రాగడానికి నీళ్లు లేవు, కలక్షన్లు ఏసీలకు తీసుకుంటున్నారు ప్రేక్షకులకు ఉడకపోతలో సినిమాలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అసౌకర్యాలు నడుమ థియేటర్ యాజమాన్యం ప్రేక్షకులను దోచుకుంటున్న వైనంపై సిబ్బందిని ప్రశ్నించగా దురసు ప్రవర్తనతో ప్రేక్షకులతో హేళనగా మాట్లాడారని ఆవేదన చెందారు. ఇటువంటి థియేటర్ నిర్వహణ చేస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకొనుటకు సంబంధిత అధికారులు స్పందించి ప్రేక్షకులకు న్యాయం చేయాలని తెలిపారు ప్రేక్షకులకు న్యాయం జరిగే వరకూ, థియేటర్లో సౌకర్యాలు కల్పించే అంతవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామెర ఆదినారాయణ, ఎడారి రమేష్ పి. రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### జవాన్ మురళీనాయక్ కుటుంబ సభ్యులకు

# సింగర్ మంగ్లీ పరామర్శ



**గోరంట్ల మే 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కల్లితండాలో ప్రముఖ గాయని మంగ్లీ (సత్యవతి) పర్యటించారు. పాకిస్థాన్ సైనికుల కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. మురళీ తల్లిదండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్ను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం జవాన్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో

# భారీగా అక్రమాలు

**ఆటో యూనియన్ అధ్యక్షులు బాలాజీ సింగ్ మండిపాటు**

**చర్ల మే 10 సూర్య న్యూస్:** మండలంలో ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇల్లు మంజూరు చేస్తున్నన్నారని, ప్రభుత్వ లబ్ధి పొందుతున్న వారి పేర్లు లబ్ధిదారుల ఎంపిక



జాబితాలో దర్శనమిస్తున్నాయని కొంతమంది నాయకులు, అధికారులు ఏకమై భారీగా అక్రమాలకు పాల్పడినట్లు జోరుగా ప్రచారం సాగుతోందని సిఐటియు చర్ల మండల నాయకులు గణేష్ ఆటో యూనియన్ మండలాధ్యక్షులు పామర్ బాలాజీ సింగ్ మండిపడ్డారు. శనివారం చర్లలో జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక మండలానికో కోడి... ఊరికొక ఈక అన్న చందంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకుల్లో, అధికారుల్లో ఉన్న స్వార్థం, లాలూచీ తనం వీడినపుడే సమాజంలో పేదోడికి సమస్య న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఇప్పటికే పక్కా ఇల్లు ఉన్న వారి పేర్లు లిస్ట్ లో దర్శనమిస్తున్నాయని, అక్రమాల వల్ల అసలైన పేదలకు అన్యాయం జరిగితే తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మండలంలో కొంతమంది నాయకులు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారని, గ్రామసభల ద్వారా ఎంపికైన లబ్ధిదారుల జాబితాను పక్కన పెట్టి కొంతమంది నాయకులు సొంత జాబితాను సిద్ధం చేసి అక్రమాలకు తెర తీశారని విమర్శించారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయవలసిన అధికారులు కొంతమంది నాయకుల ఒత్తిడిలకు లొంగి అసలైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలిపారు మండల కేంద్రం సహా అనేక గ్రామాల ప్రజలకు లబ్ధిదారుల ఎంపికలో నిజమైన వారికి స్థానం దక్కలేదని తెలిపారు. ఇప్పటికైనా మండలాధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను నిర్వహించాలని అధికారులు సర్వే వివరాలను మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో రహస్యాలను పాటించడం ద్వారా అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి చెందిన కొందరు నాయకులు అధికారులను వెంటబెట్టుకొని రహస్యంగా సర్వేలు చేస్తున్నారని పేర్కొన్నారు అర్హత లేని వారికి ఇల్లులు కేటాయించినందుకు గాను భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయని, ఈ వాస్తవాలు అన్నిటిని అధికారులు గ్రహించాలని కోరారు. లబ్ధిదారులకు ప్రజాపాలనలోనూ మండల గ్రామ పంచాయతీ కార్యాలయాలలోనూ ఇచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవాలని లేని యెడల పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆటో రంగంలో పనిచేస్తున్న అత్యంత పేదలైన పూరిల్లలో ఉండే వారికి సైతం లబ్ధిదారుల ఎంపికలో పేర్లు రాలేదని గత లిస్టులో వచ్చిన పేర్లను సైతం కొంతమంది నాయకులు తమ స్వలాభాల కోసం తొలగించి వారికి నచ్చిన వారి పేర్లు చేర్పించారని ఈ వైఖరి మండల ప్రజలకు అన్యాయం చేసే విధంగా ఉందని ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని లేదంటే ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ మండల నాయకులు రాచకొండ సంజీవరావు, గోలి వినయ్ కోడిరెక్కల వెంకట్రావు, కొంగ రాజు, ముకుందం, రాము, సిద్దు, మహేష్ అర్జున్, సాయి పాల్గొన్నారు.

### జ్వాలా నరసింహ స్వామి కి

# ఘనంగా రథోత్సవం




**అహోబిలం మే 10 సూర్య న్యూస్** అహోబిలంలో వైశాఖమాస నృసింహ జయంతి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎగువ అహోబిలంలో శనివారం జ్వాలా నృసింహస్వామివారి కి ఘనంగా రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి, అమ్మవార్లు పల్లకిపై కొలువుదీరి విహరించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం కు శాశ్వత కూరగాయల దాత మార్కెట్ ప్రసాద్ రథోత్సవం లో పాల్గొన్నారు. ఆలయ పండితులు ఆశీ ర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### నూతన వధూవరుల ను ఆశీర్వదించిన

## తెదేపా మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి మే10 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని నీళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హరీష్ తన సోదరి వివాహానికి తెదేపా మండల ఇన్చార్జ్



గుమ్మనూరు ఈశ్వర్ శనివారం రోజు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నీలూరు వెంకటేష్,హరీష్,కరూర్ శివ శంకర్,అన్నంపల్లి శివ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కళలను ఆదరించండి ఆ ప్రాంతమంతా...

# కళకళగా సుఖశాంతులతో వర్ధిల్లును

**పామిడి మే 10సూర్య న్యూస్** మండల పరిధిలో ని కట్టకిందపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రభుత్వ సృజనాత్మక తెలుగు భాష సాంస్కృతిక శాఖ సహాయ సహకారములతో పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య హరిశ్చంద్ర అను రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనం ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. రంగస్థల పౌరాణిక నాటక కళలు అంతరించిపోతున్న ఈతరుణంలో నిరుపేద కళాకారులను ఆదుకునే నిమిత్తం తెలుగు నాటక మాసోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పామిడి స్వరరాగ నాటక కళాసమితికి కొన్ని ఉచిత రంగస్థల పౌరాణిక నాటకములు మంజూరు చేసినది. అందులో భాగంగా కట్టకిందపల్లి



గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం ప్రజలను ఎంతో ఆకట్టుకొని ఆనందపరిచింది. ఆసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం దేవరాజు మాట్లాడుతూ రంగస్థలం పౌరాణిక కలలను గ్రామీణ ప్రజలు ఆదరించాలని, ఆ ప్రాంతమంతా పాడిపంటలతో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. ఈనాటకంలోనరహరి, యం. దేవరాజు, నారాయణరెడ్డి, పుంజా కృష్ణారావు, మస్తాన్ వన్నూరప్ప,అనితకుమారి, పెనుగొండనాగ వేణిలు తమ తమ గాన మాధుర్యం తోపాటు పోటీపడి నటనా చాతుర్యం కణపరచడంతో ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. భక్తి రసమైన నాటకంను చూచుటకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం గ్రామ పెద్దలు ప్రజలు కళాకారులను గౌరవించి కానుకలు అందజేసి సన్మానాలు చేశారు.

### జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**జగ్గయ్యపేట మే10 సూర్య న్యూస్ :** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో శనివారం చిలకల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం



నిర్వహించారు. లో జగ్గయ్యపేట శాసనసభ్యులు తాతయ్య ,సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం ,వైవిఎస్ రెడ్డి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో మొత్తం 191 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా శంకర్ నేత్రాలయం విజయవాడ వారిచే కంటి పరీక్షలు చేయించుకున్న వారికి త్వరలో శంకర నేత్రాలయం విజయవాడ వారి వద్ద పొరలు, శుక్లముల ఆపరేషన్ చేస్తారని,కళ్ళజోడులను కూడా జయప్రద ఫౌండేషన్ వారి ద్వారా త్వరలో అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. జనరల్ వైద్య విభాగంలో షుగర్, బిపి, రక్త పరీక్షలు చేయించుకున్న వారికి, ఉచితంగా మందులు అందజేస్తామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి,చిల్లకల్లు గ్రామ నాయకులు రావూరి విశ్వనాథం, రావూరి శ్రీనివాసరావు, ముత్తినేని అశోక్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కారుపాటి డేవిడ్, నాయిని రజిని, ముత్తినేనిప్రశాంత్, డోగుపర్తి బాబు, నాగభూషణం, మహేష్, జ్వాలా, రమణ, చిరంజీవి,గ్రామ ప్రముఖులు పర్యవేక్షించగా, చిల్లకల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఫౌండేషన్ సభ్యులు సహాయ సహకారాలు అందించినారనీ. జయప్రద ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలిపారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



**ఉదయగిరి మే 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ముత్తరాచిపల్లిలో శనివారం కన్నుల పండుగ సీతారా ముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా మొదటిగా ఆలయ ధర్మకర్తలు మెంతెం వెంకటేశ్వర్లు రెడ్డి, భాగ్యమ్మ ఇంటి నుండి మేల వాయద్యాలతో సీతారాముల స్వామి వారికి పట్టు వస్త్రములు, ఆభరణములు తీసుక వచ్చారు. తదుపరి ఆభరణములు ,పట్టు వస్త్రములు అలంకరించి సీత రాముల వారికి కళ్యాణం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థానం కమిటీ సభ్యులు మధు, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున్, ప్రసన్న, శరత్, బాలకృష్ణ, సురేష్ కుమార్ మరియు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జవాన్ అంత్యక్రియల్లో పాల్గొననున్న ప్రముఖులు





**గోరంట్ల మే 10 సూర్య న్యూస్ :** మండలంలోని కల్లితండాకు రేపు ప్రముఖులు రానున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ అంత్య క్రియల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం షిండేతో పాటు ప్రముఖులు పాల్గొంటారని జిల్లా అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బందోబస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

### ర్యాలీ కేశవ స్వామికి

# 1,11,116 రూపాయలు విరాళం

**ఆత్రేయపురం మే 10సూర్య న్యూస్:** ర్యాలీ ఆలయ అన్నదాన అభివృద్ధికి భక్తులు భారీ విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషురూపం ఎనకాల స్త్రీ రూపము కలిగి స్వయంభుగా వెలసిన కోనసీమ జిల్లా ర్యాలీ కేశవ స్వామి ఆలయ అన్నదాన అభివృద్ధికి శేరిలింగంపల్లి చెందిన బల్లా వీరభద్రం, సరిత దంపతులు కలిసి ర్యాలి జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని




దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ. 1,11,116 లు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయం భాగవతుల వెంకటరమణమూర్తి స్వామి వారి ఆశీర్వచనం చేయించి, శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్యే కాకర్లకు ఘన స్వాగతం పలికిన

# కూటమి నాయకులు

**సీతారామపురం మే 10 సూర్య న్యూస్** సీతారామపురం పర్యటనకు వచ్చిన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ కు మండల పరిధిలోని ఎస్సార్ నగర్ గ్రామం



వద్ద కూటమి నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి బైక్ ర్యాలీతో సీతారామపురం మీదుగా బస్టాండ్ కూడలి మీదుగా చిన్ననాగంపల్లి వరకు వందలాదిమంది కార్యకర్తల నడుమ బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం సీతారామపురం మండలంలోని ఏడు గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం గ్రామ కమిటీలను ఎంపిక చేసి నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను, మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి ,మాజీ కన్వీనర్లు ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జాషువా, మండల సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి ,సీతారామపురం బిట్ 2 ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జనసేన మండల నాయకుడు గోగినేని కాశిరత్తయ్య (గాంధీ), తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేష్ యాదవ్, సర్పంచ్ లు తోకల రామచంద్ర, ఆదయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య, నాయకులు దేవర వెంకటేశ్వర్లు, ఎస్. రాజశేఖర్, పసుపులేటి వికాస్ బాబు, సుమన్, రఘురామయ్య, ఆలూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో శనివారం వాడపల్లి వెంకన్న భక్తులు

### భక్తులు అన్నప్రసాదం స్వీకరించడానికి శాశ్వత షెడ్లు ఏర్పాటు చేయాలి

### త్వరలోనే అన్న ప్రసాదం స్వీకరించే భక్తుల సమస్యలకు పరిష్కారం డిప్యూటీ కమిషనర్ చక్రధర్

**ఆత్రేయపురం మే 10 సూర్య న్యూస్:** భక్తులతో కోనసీమ వాడపల్లి వెంకన్న ఆలయం కిటకిటలాడింది. అంబేద్కర్



కోనసీమ జిల్లా కోన సమితిలో తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయం శనివారం వేలాది భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు వారిని కోరిన కోర్కెలు తేరడంతో ఏడు వారాలు కాల నడిపిన రాత్రివేళలో నడిచి వచ్చారు. మరి కొంతమంది భక్తులు వారి వారి వాహనాలలో సుధీర ప్రాంతాల నుండి ఆలయానికి చేరుకుని వారి మొక్కు బడులను చెల్లించుకున్నారు. విశిష్ట గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం చుట్టూ



గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేసి స్వామి దర్శనం చేసుకుని వారి భక్తిని చాటుకున్నారు. అయితే భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించడానికి తాత్కాలిక పందిర్లు ఏర్పాటు చేశారు. శుక్రవారం గాలితో కూడిన భారీ వర్షం కురవడంతో ఆ పందిర్లు కాస్త నేలకు కూలడంతో ఆ వెంటనే ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ అధికారులతో కలిసి సిబ్బందితో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆల్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే అన్న



ప్రసాదానికి శాశ్వత అన్న ప్రసాద షెడ్లను నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంత తొందరగా శాశ్వత షెడ్లు నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని పలువురు భక్తులు వేడుకుంటున్నారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆదాయం సాయంత్రం 4 గంటలకు 47 లక్షల 78,000 రూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

### చింతా లక్ష్మీదేవికి అంత్యక్రియలు నిర్వహించిన

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**యాడికి మే 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కొండ కింద వీధిలో నివసిస్తున్న చింతా లక్ష్మీదేవి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతురాలికి





కొడుకు ఉన్న అందుబాటులో లేకపోవడంతో ఆమె కూతుర్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని అంత్యక్రియలు చేయడానికి సహాయం కోరడం జరిగింది. ఏ సమయంలోనైనా అంత్యక్రియల కార్యక్రమంలో ఆపద అని పిలవగానే వెంటనే వెళ్లి అంత్యక్రియల కార్యక్రమం పూర్తిచేసే యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు అందరికీ విషయం తెలియజేయగానే వెను వెంటనే స్పందించి మృతురాలి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. అంత్యక్రియల కార్యక్రమం పూర్తయిన తర్వాత మృతురాలి కూతుర్లు , మనవళు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు గురించి కొనియాడారు. అంత్యక్రియల కార్యక్రమానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాడికి లో కానీ యాడికి చుట్టుపక్కల కానీ రక్తం అవసరమైన వారు కానీ రక్తదానం చేయాలనుకున్నవారు కానీ మరియు అంతక్రియలు చేయడానికి ఇబ్బంది పడుతున్న వారు మా ఫౌండేషన్ ని సంప్రదించవచ్చని ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు . ఈ అంత్యక్రియల కార్యక్రమంలో (బండారు బాలకృష్ణ నేటి శుభోదయం విలేకరి) ,చందగాని ధృవ నారాయణ, (ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక విలేకరి), మెటికల చెన్నయ్య,సాకరే శంకరప్ప,టి లక్ష్మీ కాంతమ్మ పాల్గొనడం జరిగింది.

### జస్వికపుట్టినరోజు సందర్భంగా

# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



**యాడికి మే 10 సూర్య న్యూస్:** మండల పరిధిలోని వేముల పాడు గ్రామ సర్పంచ్ మైల ఓంకారమ్మ సాంబశివుడు ల మనుమరాలు చిన్నారి జస్విక జన్మదిన సందర్భంగా యాడికి లోని కమలపాడు రోడ్డులో గల అగాపే వృద్ధాశ్రమమును సంద ర్శించి అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటు చేసిన సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులు చిన్నారి జస్విక నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బత్తుల శివప్రసాద్ తో పాటు వేములపాడు గ్రామ సర్పంచ్ మైల సాంబశివుడు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### డిగ్రీ కాలేజీ లో సాయి మెమోరియల్

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం





**తూర్పుగోదావరి/ సీతానగరం మే10సూర్య న్యూస్:** మండల పరిధిలో నిసింగవరం గ్రామానికి దగ్గరలో ఉన్న డిగ్రీ కాలేజీ నందు సాయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో భాగంగా నేడు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ,దంపతులు బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ముందుగా సాయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బత్తుల అనంతరం ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న టీమ్ సభ్యులకు అభినందనలు తెలియజేసి ఆల్ ది బెస్ట్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### యుద్ధం నేపథ్యంలో దేశం మొత్తం సురక్షితంగా ఉండాలంటూ

# బిజెపి, ఆర్ఎస్ఎస్ పూజలు

**యాడికి మే 10 సూర్య న్యూస్ :** పాకిస్తాన్ లో జరుగుతున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశం జవాన్లు,ప్రజలు సురక్షంగా ఉండాలంటూ భారత్ , పాకిస్తాన్





మధ్య ఉద్రికతలు నెలకొన్న నేపథ్యంలో భారత్ సైన్యం ఎలాంటి ప్రాణా నష్టం జరగకుండా ఇందులో భారత్ విజయం సాధించాలని మండల బిజెపి పార్టీ నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కొనగండ్ల రాజేష్ ఆదేశాల మేరకు యాడికి మండల బిజెపి మండల అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో పూజ, అర్చన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తీరంపురం లక్ష్మయ్య మరియు బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మురళీకృష్ణ, జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగ శేఖర్, మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి కృపాకర్,నరసింహ,రంగం మురళీకృష్ణ, మండల కిషన్ మోక్ష అధ్యక్షులు జగదీష్, చింత నాగేష్ పాల్గొనడం జరిగింది.

# గ్రామాల అభివృద్ధికి గ్రామ కమిటీలు కృషి: ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**సీతారామపురం మే 10 సూర్య న్యూస్** గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు ఎంతగానో దోహద పడతాయని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను ఆధ్వర్యంలో మండలంలోని బసినేనిపల్లి పంచాయతీ నుండి సీతారామపురం వరకు నిర్వహించిన బైకు ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను ఎస్ ఆర్ నగర్ వద్ద భారీ గజమాలతో టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని చిన్ననాగంపల్లి, గుండుపల్లి ,మారం రెడ్డి పల్లి, సీతారామపురం, పబ్బులేటి పల్లి, గోనువారిపల్లి, జయపురం గ్రామాలలో టిడిపి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన స్థానిక నాయకుల సమక్షంలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ గ్రామ కమిటీలను ఎన్నిక చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అలుపెరగకుండా గ్రామ కమిటీల ఎంపిక ప్రక్రియలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిమగ్నమయ్యారు. గ్రామ కమిటీల వ్యవహారంలో ప్రతి ఒక్కరికి సమాన విలువలను పాటిస్తూ సమ న్యాయం చేస్తూ యువత మహిళలకు ప్రాధాన్యతనిస్తూ కమిటీలను ఎన్నుకోవడం గమనార్హం. ఆయా గ్రామాలలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు స్థానిక ప్రజల నుండి ఘన స్వాగతాలు పలికాయి. అనంతరం ఆయా గ్రామాలలోని ప్రజల వద్ద సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని త్వరగా



పరిష్కారం అయ్యేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ సీతారామపురం మండలంలో గతంలో కంటే భిన్నంగా మెరుగైన పద్ధతిలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామలనే కాకుండా పార్టీని మరింత అభివృద్ధి పరిచేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని వర్గాలకు, యువతకు మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ కమిటీలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. కడప జిల్లాలో మే నెల 27 ,28, 29 తేదీల్లో జరిగే మహానాడు నాటికి గ్రామ కమిటీలు, మండల కమిటీలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. గ్రామ కమిటీల ద్వారా గ్రామ అభివృద్ధి సులభతరం అవుతుందన్నారు. చిన్నచిన్న మనస్పర్ధలను వీడి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కూటమి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను, మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి ,మాజీ కన్వీనర్లు ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జాషువా, మండల సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి ,సీతారామపురం బిట్ 2 ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జనసేన మండల నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ), తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేష్ యాదవ్, సర్పంచ్ లు తోకల రామచంద్ర, ఆదయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య, నాయకులు దేవర వెంకటేశ్వర్లు, ఎస్.రాజశేఖర్, పసుపులేటి వికాస్ బాబు, సుమన్, రఘురామయ్య, ఆలూరి శ్రీనివాసులు, కుర్ర రత్తయ్య బంధుగుల పట్టాభి బంధుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా

# కలిసిన ఎమ్మెల్యే బుడ్డా



**నంద్యాల మే 10సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం వారు శ్రీశైలం నియోజకవర్గ సమస్యల గురించి నియోజకవర్గ గా అభివృద్ధి గురించి వారుఇరువురు చర్చించుకోవడం జరిగింది. వారి వెంట రామలింగారెడ్డి , తులసి రెడ్డి తదితరులు ఉన్నారు.

### దేశ రక్షణ నిధి కోసం నెల జీతం...


# విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే పాయం

**ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్**



**మణుగూరు మే 10 సూర్య న్యూస్:** తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు రక్షణ నిధిగా నెల జీతం విరాళంగా పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వ ర్లు శనివారం ప్రకటించారు. దేశ భద్రతకు స్ఫూర్తిదా యకంగా భారత సాయుధ బలగాలకు సహకారంగా తన ఒక నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినందుకు మణుగూరు మండల ప్రజల తరుపున, మండల కాంగ్రెస్ కార్యకర్తల తరుపున మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోవనగిరి శివ సైదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పవిత్ర లక్ష్యంలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్క భారతీయుడిని ఆహ్వానిస్తున్నామన్నారు.

# ప్రారంభమైన ఉరుషే షరీఫ్



**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** మండలం లోని దుర్గ సముద్రం వంచాయతీ దాదేపల్లిలో ప్రారంభమైన ఉరుషే షరీఫ్. ఈ కార్యాక్రమానికి పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి, మండల అద్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దాదేపల్లి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన

# పేద మహిళలకు ఆర్థిక సహాయం

**రైల్వే కోడూరు మే 10 సూర్య న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కవారి పల్లె ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పేద మహిళ ప్రసవించిన విషయాన్ని డాక్టర్ రాజశేఖర్ గారు తెలిపిన సమాచారం అందు కున్న సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం%ౡ% ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తల్లి బిడ్డ



ఆరోగ్యంగా మంచి పోషక ఆహారం కొరకు నగదు సహాయం డాక్టర్ రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు జీవనజ్యోతి ఆనంద ని లయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి నగదు అందించారు ఇలాగే ముక్కవారి పల్లె ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యశాలలో ప్రసవించిన ప్రతి పేద మహిళలకు సమాచారం అందుకున్న వెంటనే తల్లి బిడ్డ ఆరోగ్యం పోషక ఆహారం కొరకు ఆర్థిక సహాయం అందిస్తామని పేద మహిళలు ఎవరైనా ప్రసవించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం వారికి సమాచారం అందించాలని వెంటనే వారికి సహాయం అందిస్తామని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు.

### కాలువలను శుభ్రం చేసిన

# తెలుగుదేశం పార్టీ నాయకులు

**యాడికి మే 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని టీవీఎస్ షోరూం పక్కన డ్రైనేజ్ పొంగి పొరలి వాహనదారులకు పాదచారులకు రోడ్డు వెంట వెళు





తుంటే దుర్గంధం వెదజల్లుతోంది. పరిస్థితి గమనించిన టిడిపి నాయకులు దామినేని నరసింహ చౌదరి, కోడూరు నీలకంటేశ్వర్ రెడ్డి, పల్లా పురుషోత్తం తదితరులు కలిసి వెంటనే కాలవలో ఇరుక్కున్న చెత్తాచెదారాన్ని తీసివేసి కాలువలో నీరు పెద్ద కాలువలోకి వెళ్లే లాగా చేశారు. దీంతో ఆ వీధిలోని వారు ఆ దారి గుండా వెళ్లేవారు తెలుగుదేశం నాయకులు చేసిన పనికి హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ వారే వచ్చి పనులు చేసేంతవరకు ఎదురు చూడకుండా తమ చేతనైన పనిని చేసుకుంటూ వెళితే అన్ని వీధులలో క్లీన్ గా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

### ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న...

# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

**మణుగూరు మే 10 సూర్య న్యూస్:** పలు ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సమ్మె నోటీసులు యాజమాన్యాలకు ఇస్తూ మే 20 నా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సిఐటియు ఈ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తూ ప్రజలను మతం ముసుగులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా




నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడ్ లను విరమించుకోవాలని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావు, బిటిపిఎస్ సంఘం ఉపాధ్యక్షులు ఎగ్గడి రవి, బిక్షపతి, శ్రీను, రమేష్, లారీ అసోసియేషన్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సాంబయ్య, సతీష్, హెూండా హీరో షోరూం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మూన్నాళ్ళ ముచ్చటగా...
# వాటర్ ప్లాంట్లు

**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** మండలం లోని 19 గ్రామ పంచాయతీలలో గత ప్రభుత్వం పంచాయతీకి ఒక చోట వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినది. అవి ప్రస్తుతం



మూతపడ్డాయి. మూన్నాళ్ళముచ్చటగా మారినాయి.మండలం లో ఏకొత్తకోట లోగల వాటర్ ప్లాంటు పనిచేయడం లేదు, దురగసముద్రం లో ఎప్పుడు పనిచేస్తుందో ఎవరికి తెలియదు, చారాల గ్రామంలో బస్టాండ్ లోనే ఉంది, ఒకప్పుడు పనిచేసేది, ప్రస్తుతం మూతపడింది, ఇది మూన్నాళ్ళ ముచ్చటగా మారింది.చౌడేపల్లి పట్టణం నందు మండల పరిషత్ కార్యాలయం ప్రక్కనే కలదు, అలాగే చౌడేశ్వరీ దేవస్థానం ముందు ఒకటి కలదు, అలాగే పరికిదొన లో పనిచేయడం లేదు, దిగువపల్లిలో అప్పిన పల్లి ప్రక్కనే మూడు రోడ్డుల కూడలిలో కలదు, ఎక్కడ కూడా పనిచేయడం లేదు. ఐతే పుదిపట్ల లో, ఆమినిగుంటలో మాత్రమే పనిచేస్తున్నాయి. కావున సంబందిత అధికారులు పనిచేయని వాటర్ ప్లాంట్లను వినియోగం లోకి తేవాలని ప్రజలు కోరుచున్నారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం


**పులివెందుల మే 10 సూర్య న్యూస్** పట్టణంలోని అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయుడు గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి



ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అంధు ల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన కుమారుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కు
# ఘన నివాళులు


**జగ్గయ్యపేట మే10 సూర్య న్యూస్ :** దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్ తో జగిన పోరులో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కు స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) ఘనంగా నివాళులర్పించారు.పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులు నాయకులతో కలిసి శనివారం తాతయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ భారత సైన్యంలో విధులు నిర్వహిస్తూ శ్రీ సత్యసాయి జిల్లాకి చెందిన మురళి నాయక్ అమరుడయ్యారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డీసీ చైర్మన్ ఏలూరి గోపాలరావు,డీసీ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, హరి నరసింహారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద అక్రమ వసూలు చేస్తున్న కాంట్రాక్టర్

**హిందూపురం మే10సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలో ని లేపాక్షి మండల కేంద్రంలో పార్కింగ్ కాంట్రాక్టర్ యాత్రికుల నుండి అధిక పార్కింగ్ ఫీజు అక్రమంగా వసూలు చేస్తూన్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు. బాలయ్య






అడ్డాలోయాత్రికుల నుండి ముక్కుపిండి అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని మండల ప్రజలు, పర్యాటకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పంచాయతీ అధికారులు మొదట వేలంపాట మార్చి నెల మూడో వారంలో నిర్వహించారు. అప్పుడు 82,లక్షలు కు పాత లేపాక్షికి చెందిన శంకర్ రెడ్డి అతను వేలంపాట దక్కించుకున్నాడు. వేలం పాట పాడిన తను మొత్తం కట్టలేదన్న సాకుతో ఏప్రిల్ నెల మొదటి వారంలో లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో రెండవసారి వేలంపాట నిర్వహించారు, సంవత్సరానికి 32 లక్షల రూపాయలు గోవిందప్ప అనే కాంట్రాక్టర్ వేలంపాట దక్కించుకున్నారు. అయితే 50 రూపాయలకు మించి అధికంగా పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని పంచాయతీ అధికారులు చెప్పినప్పటికీ తాను అంతా నా ఇష్టం అన్నట్లు ఒక కారుకి 50 రూపాయలు వసూలు చేయాల్సిన చోట 80 రూపాయలు, ద్విచక్ర వాహనానికి పది రూపాయలు వసూలు చేయాల్సిన చోట 20 రూపాయలు వసూలు చేస్తూ యాత్రికుల నుండి అధిక పార్కింగ్ ఫీజ్ ముక్కు పిండి వసూలు చేస్తున్నాడు. బెంగళూరుకు చెందిన కారు డ్రైవర్ లేపాక్షిఅలయం వద్ద 80 రూపాయలు వసూలు చేసినట్లు డ్రైవర్ వాపోయాడు. పంచాయతీ అధికారులు కలుగచేసుకొని లేపాక్షి మండల కేంద్రంలో అక్కడక్కడ పార్కింగ్ ఫీజువివరాలు బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక పెద్దలు పేర్కొంటున్నారు. కలెక్టర్ దొర స్పందించి,అక్రమ పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొవలెనని పర్యాటకులు కోరుతున్నారు


# హైకోర్టు తీర్పించిన ఆగని భూదందా..!

### ఏమి తెలియనట్లు అధికారులు తీరు..?

### న్యాయం చేయండి అంటూ అర్హులైన లబ్ధిదారులు..ఆందోళన

**రైల్వే కోడూరు మే 10 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో రోజురోజుకు అర్హులైన లబ్ధిదారులకు చెందాల్సిన భూములు అనర్హులు పాలవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి అన్ని అర్హతలు ఉండి అండదండలు లేని నిరుపేదలు భూములు అనుభవించుకోలేక ఆరాటపడుతూ ఆందోళన చెందుతున్నారు. వివరాలు లేక వెళితే ఓబులవారిపల్లి మండలం ఎల్లాయపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 27 37 ఈ భూములు ఆ పంచాయతీ కింద పెద్దవరంపాడు ఎల్లయ్యపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉంటుంది అయితే గతంలో అసైన్మెంట్ కమిటీలో 11 మందికి 1.50 సెంట్లు చొప్పున గత ప్రభుత్వం వైసీపీలో కమిటీలు పాసై వారికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసే సమయంలో కొంత నిర్లక్ష్యం జరిగిందని చెప్పవచ్చు పేపర్ వరకు పూర్తయిన వారికి పట్టాలు మంజూరు చేసే విషయంలో అధికారులు జాప్యం గా వ్యవహరించడం పట్టాల అందించడంలో విపులమైనట్లు తెలుస్తోంది అన్ని విధాల వీరికి భూహకులు ఉన్నప్పటికీ గతంలో ఉన్న తాసిల్దారులు కొందరికి అక్రమ ఆన్లైన్ చేయడంతో ఈ 11 మంది లబ్ధిదారులు రేపు మాకు పట్టాలిస్తామంటూ కాలయాపన చేయడంతో 11 మంది లబ్ధిదా రులు హైకోర్టు మరియు రాజంపేట కోర్టు జిల్లా అధికారులను డిఆర్ఓ ను కలిసి భూములకు సంబంధించిన పూర్తి రికార్డులు అందించడంతో డిఆర్ఓ కోర్టు కూడా 11 మంది లబ్ధిదారులకు అసైన్మెంట్ భూములు పంపిణీ చేయాలని ఆర్డర్ వేయడంతో హైకోర్టు కూడా వీరికి భూములు అందాలని ఆర్డర్ మంజూరు చేసింది అయితే అదే గ్రామానికి చెందిన కొంతమంది చేయించుకుని సూర్య అనే వ్యక్తి సుబ్బు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ చేయించుకుని సర్వే నెంబర్లు మార్చి ఊహకు పొందామని భూములలో యంత్రాలతో పనులు చేస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాయకుల అండదండలు పరపతి ఉండడంతో ఈ భూములను కబ్జా చేయాలని ఉద్దేశంతో గత వారం





రోజులు క్రితం కొందరు యంత్రాలుతో పనులు చేస్తుండగా రెవెన్యూ అధికారులు ఆపేసినట్లు కూడా తెలిసింది పైన తెలిపిన లబ్ధిదారులకు పది మందికి అర్హత కలిగిన అసైన్మెంట్ లబ్ధిదారులకు భూములు పంపిణీ చేయాలని 24-1-013 తారీకున డిఆర్ఓ ఆర్డర్ వేసి ఉప్పు పంపిణీ చేయాలని తెలిపినట్లు తెలుస్తోంది నెంబర్ %ఃజూఅశీ=%1539/219 ఆర్డర్ నెంబరు ఆరు వారాలలోపు భూములు పంపిణీ చేయాలని ఆర్డర్ ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది 23 24 డాక్యుమెంట్ ప్రకారం నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం డాక్యుమెంట్ నెంబర్ 1455 ద్వారా పుల్లంపేట రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించి తెలుస్తోంది 26-9-016 సంవత్సరములు సుబ్బు అనే వ్యక్తి సూర్య అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించినట్లు పిలుస్తోంది సర్వే నెంబర్ 27 37/4 మరియు 27 37/5 మరియు 27 38/6 మరియు 27 38 %ఖ%/6 ఒక్కో నెంబరు ఒకటిన్నర ఎకరా చొప్పున రిజిస్ట్రేషన్ చేసినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా అసైన్మెంట్ భూములు ఎలా రిజిస్ట్రేషన్ అవుతాయి వాటి మతలబ్బులు ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు నకిలీ మకిలి చేసి సర్వే నెంబర్లు వేరేది చూపించి అదే భూమిని కాల్ చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు విమర్శిస్తున్నారు ఏది ఏమైనా అసైన్మెంట్ భూములు అడ్డగోలుగా ఆక్రమణకు భూకబ్జాలకు పాల్పడుతూ అప్పనంగా ప్రభుత్వ భూములు కాజేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు అదేవిధంగా అసైన్మెంట్ భూములు ఇచ్చిన పదిమందికి భూములు అందేలా హైకోర్టు తీర్పు ఇచ్చిన బేకాతర చేస్తూ కోర్టును సైతం లెక్క చేయకుండా భూములు కట్ చేసేందుకు యంత్రాలతో కూడా ఉన్న సదివించేసినట్లు ఆరోపించారు కూలి లక్ష్మీదేవి అమరావతి ఉమాదేవి నాగమ్మ బాలమ్మ మరో ఆరుగురు కి భూములు అందేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని పేదవారికి న్యాయం చేయాలని అర్హత పొందిన లబ్ధిదారులు కోరుతున్నారు.

## స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు అందించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సైనికులు

**ప్రత్తిపాడు మే 10 సూర్య న్యూస్ :** రోడ్డు భద్రతా నియమాల్లో భాగంగా వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీస్ శాఖాధికారులు పదేపదే ప్రజలకు అవగాహన



కల్పిస్తున్న నేపథ్యంలో స్టేషన్ సిబ్బందికి రక్షణ కవచంలా ఉండాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సైనికులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,యువ నాయకులు అంబటి బుజ్జి,గోపిశెట్టి శ్రీను,కార్మిక నాయకుడు పత్రి రమణల ఆధ్వర్యంలో ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం అనేక కేసుల నిమిత్తం స్టేషన్ సిబ్బంది మండలంలో ఉన్న గ్రామాలు తిరగాల్సి ఉంటుందని,విపరీతమైన ఎండలు కాస్తున్న నేపథ్యంలో అన్ని కాలాల్లో కూడా రక్షణ కల్పించే వారి శిరస్సుకి రక్షణగా ఉండాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల రాంబాబు,జనసేన యువనాయకులు పి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదం రాత్రేదీ..!

**మహానందిలో హొటలను ఆశ్రయిస్తున్న భక్తులు**

**నంద్యాల మే 10 సూర్య న్యూస్** మహానంది దేవస్థానంలో భక్తులకు రాత్రివేళలో అన్న ప్రసాదం అందించే అంశంపై అధికారులు శ్రద్ధ చూపడం లేదు. వివిధ ప్రాంతాల నుంచి



అధిక సంకలో వచ్చి బస్సు చేసే భక్తులు రాత్రి వేళల్లో అల్పాహారంతో సరిపెట్టుకుంటున్నారు. మరికొందరు హొటలను ఆశ్రయిస్తున్నారు. దాతలు ఇచ్చే విరాళాలపై వచ్చే వడ్డీతో నిత్య అన్నదాన పథకం ద్వారా మధ్యాహ్నం మాత్రమే మహానందిలో అన్న ప్రసాదం అందిస్తుండగా రాత్రి కూడా అందించాలని డిమాండ్ చేస్తున్నారు. వేలాది మంది భక్తులు ఆకలి తీర్చే అన్నదానంపై కార్యనిర్వాహణాధికారి నిర్ణయం తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

**మొబైల్ హొటల్లు అనుమతించాలి:-** మహానందిలో రాత్రి వేళల్లో సరైన హొటల్ లేక అర్థ ఆకలితో నిద్రిస్తున్నారు. హొటల్ లోని పెంచడమే కాక, మొబైల్ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

### పి.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో
## నేడే ఉచిత గుండె వైద్య శిబిరం

**యాడికి మే 10 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వెనక ఉన్న విజన్ హై స్కూల్ లో పి. హెచ్.ఆర్.సి మరియు విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 11వ



తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహించనున్నట్లు పి. హెచ్.ఆర్.సి. స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి శనివారం తెలిపారు. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్ ,,,బి పి ,,ఈ సి జి ,, 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చేతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ఈ అవకాశాన్ని యాడికి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

### నేడు శిల్పారామంలో వారాంతపు
## సంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల మే 10 సూర్య న్యూస్** సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా, తేదీ-11-05-25,



ఆదివారం సాయంత్రం 5-30 నిమిషాలకు మదనపల్లి సూర్య డాన్స్ అకాడమీ చిన్నారులచే శాస్త్రీయ మరియు జానపద, సినీ నృత్య ప్రదర్శన నిర్వహించ బడునని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## వీర జవాన్ కు ఘనంగా...
# నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ నాయకులు

**పులివెందుల మే 10 సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు పాకిస్థాన్ తో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలర్పించి అమరుడైన మన తెలుగు జాతి ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్ కు శనివారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమయం లో ప్రతి ఒక్కరము భారత సైన్యానికి మద్దతు గా నిలవాలని, ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్



రెడ్డి, నూర్ భాషా సంఘం నాయకులు ఓతూరు రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, సీనియర్ నాయకులు కోడి రమణ, యార్వ వెంకట సుబ్బయ్య, కనక గంగాధర్, చలపతి కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్, బొగ్గిటీ పురుషోత్తం, పద్మనాభం రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, విద్యార్థి సంఘం నాయకులు జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం 11 మే, 2025

## యుద్ధభూమిలో వీరజవాన్ మురళి నాయక్ ధైర్యాన్ని
# దేశం మరువబోదు

:19 వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్



**నంద్యాల మే 10సూర్య న్యూస్:** పాకిస్తాన్ ఉగ్రదాడికి ముచ్చ మటలు పట్టించేలా సమాధానం ఇస్తున్న భారత్ తన ఆర్మీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఓ ముద్దు బిడ్డను కోల్పోయిందని వీర జవాన్ మురళి నాయక్ మృతి దేశం మరువబోదని 19వ వార్డు ఇంచార్జ్ కోడూరు జగదీష్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ వీర జవాన్ మురళి నాయక్ చేసిన పోరాటం మాత్రం దేశం గర్వించదగ్గదని , ఆయన మృతి చెందలేదని అమరుడయ్యారని దేశం ఆయన సేవలను గుర్తించుకుంటుందని అన్నారు. దేశంలోనే యువత సైతం ఇలాంటి వీర జవాన్ల స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచి భారత దేశ ఆర్మీలో తాము కూడా పాలు పంచుకోవాలని యువతకు సూచించారు.

## డాక్టరేట్ అందుకున్న యువ నాయకుడు
# మిద్దింటి కిషోర్



**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** మండలం లోని పొదలపల్లి గ్రామం రైతు కుటుంబంలో జన్మించి పలు రకాల సామాజిక సేవలు చేస్తూ చేస్తూ రాజకీయంగా అంచనా అంచనాలు ఎదిగిభారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే యువ నాయకుడు మిద్దింటి కిషోర్ శనివారం బెంగళూరు నగరంలోని భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే డాక్టర్ రేట్ పొందినారు.యువ నాయకుడు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ నా సేవలో గుర్తించి భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు నాకు డాక్టరేట్ రావడం చాలా గర్వకారణంగా ఉంది ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలలో కొనసాగిస్తానని హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్మీ జవాన్ మురళి నాయక్ కి
# ఘన నివాళులు

: మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి



**సీతారామపురం మే 10 సూర్య న్యూస్** భారత్ సరిహద్దు ప్రాంతంలోని జమ్మూ కాశ్మీర్ బోర్డర్ వద్ద భారత్ పాకిస్తాన్ జవాన్ల మధ్య జరుగుతున్న కాల్పులలో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా కు చెందిన మురళి నాయక్ వీరమరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీతారామపురం మాజీ జెడ్పిటిసి దగ్గిరెడ్డి గురవారెడ్డి పేర్కొన్నారు. యుద్ధ వాతావరణ క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ సైనికులను దీటుగా ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కు జోహార్లు తెలుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో
# మలాథిన్ పిచికారి

**సీతారామపురం మే 10 సూర్య న్యూస్** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం సీతారామపురం మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలలో మలాథిన్ పిచికారి




చేస్తున్నామని మలేరియా సభ్యుల అధికారి నౌషద్ తెలిపారు శనివారం సీతారామపురం మండలం లోని అయ్యవారిపల్లి, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లలో దోమల నివారణకు 25 శాతం మలాథియన్ ఫోకల్ స్ప్రే చేయడం జరిగింది. దోమల వల్ల వచ్చే మలేరియాను అరికట్టడానికి విద్యార్థులు నిద్రించే గదులలో పిచికారి చేయించమన్నారు వేసవి సెలవుల అనంతరం వసతి గృహాలకు విద్యార్థులు వచ్చేలోపు మలాథిన్ పిచికారి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో మజీద్, ఎంపీహెచ్ఏ లు పాల్గొన్నారు.

# కర్లపాటి ట్రస్ట్ సేవలు అభినందనీయం

: తుమ్మల ప్రభాకర్ వైస్ చైర్మన్

**ఎన్టీఆర్ బ్యూరో మే 10 సూర్య న్యూస్ :** జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నానాటికి విస్తరిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన



కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాలుగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించటం అభినంద నీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆర్థిక వనరుల మేరకు భవిష్యత్తులో కూడా తమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయోవృద్ధులకు అందజేసి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చారుగుండ్ల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు,ట్రస్ట్ సిబ్బంది, శ్రేయస్సు ప్రతినిధి రాజశేఖర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధభూమిలో వీరజవాన్ మురళి నాయక్ ధైర్యాన్ని దేశం మరువబోదు

- వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి

**హొళగుంద మే 10 సూర్య న్యూస్:** పాకిస్తాన్ ఉగ్రదాడికి ముచ్చుమటలు పట్టించేలా సమాధానం ఇస్తున్న భారత్ తన ఆర్మీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఓ ముద్దు బిడ్డను కోల్పోయిందని వీర జవాన్ మురళి నాయక్ మృతి దేశం మరువబోదని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీర జవాన్ మురళి నాయక్ బాధపడే విషయంగా ఉన్నదని అయితే ఆయన చేసిన పోరాటం మాత్రం దేశం గర్వించద గ్గదని , ఆయన మృతి చెందలేదని అమరుడయ్యారని దేశం ఆయన సేవలను గుర్తించుకుంటుందని అన్నారు. దేశంలోనే యువత సైతం ఇలాంటి వీర జవాన్ల స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచి భారత దేశ ఆర్మీలో తాము కూడా పాలు పంచుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ టైలర్ వలీ, గ్రామస్తులు సద్దాం, మొహమ్మదీ, టైలర్ ఖలందర్, దాదావలి ,మృత్యుంజయ, రవి ,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ కి ఘనంగా
# నివాళులర్పించిన సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో మే 10 సూర్య న్యూస్** విజయవాడ, కాళేశ్వర మార్కెట్ సెంటర్ నందు ఆపరేషన్ సింధూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పాకిస్తాన్ పై జరుగుతున్న



యుద్ధంలో వీరమరణం పొందిన సత్యసాయి జిల్లాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ కి జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందడం దురదృష్టక రమని, దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కి నివాళులు, ఆయన కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ మండలి రాజేష్ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ , గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి శివశంకర్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (%రాజ%) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత నగర జనసేన కార్పొరేటర్లు మహదేవపు అప్పాజీ , మరుపిళ్ల రాజేష్ , ఉమ్మడిశెట్టి బహుదూర్ , అత్తులూరి పెదబాబు , విజయవాడ జనసేన పార్టీ నగరానికి చెందిన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## క్వారీల వల్ల రైతుల పొలాలు బీడు భూములుగా పంట పొలాలు
# రైతులకు న్యాయం జరిగేనా..!

**ఎన్టీఆర్ బ్యూరో మే 10 సూర్య న్యూస్:** జిల్లా లోని కంచికచర్ల మండలం పరిటాల గ్రామ పరిధిలో క్వారీలు ఎదురుగా సుమారు 1000 ఎకరాలు పైగా సాగు భూమి ఉంది.




ఇందులో 300 ఎకరాలు క్వారీల సమీపంలో ఉంది. క్వారీలలో పేలుడు వలన ఈ పొలాల లో రాళ్లు రప్పలు పడి పంటలకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. రైతులను బెదిరించి క్వారి యజమానులు తమ పనులు చేసుకుంటున్నా అధికార యంత్రాంగం మొద్దు నిద్రపోతుంది. కొన్ని వందలసార్లు రైతులు అధికారులకు ఫిర్యాదు చేసుకున్న క్వారీ యజమానులు ఇచ్చే నజరానాకు ఆశపడిన అధికారులు రైతుల గోడు పట్టించుకోవడం లేదు. కాగా రైతులు తమ పొలాలను అమ్ముకోవడానికి కూడా క్వారీ యజమానులు అడ్డుపడుతున్నారంటే ఈ ప్రాంతంలో ఎంత నియంతృత్వ పోకడని క్వారీ యజమానులు అవలంబిస్తున్నారో అర్థం అవుతుంది.కూటమి ప్రభుత్వమైన తమ గోడు ఆలకిస్తుందేమోనని ఆ రైతులు శనివారం నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి వినతి పత్రాలు సమర్పించారు.అటవీ, గనుల శాఖ అధికారులు ఇప్పటికైనా కొండపల్లి రిజర్వ్ అడవిని రక్షిస్తా రని దానితోపాటు తమ పొలాలను కూడా రక్షిస్తారని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు .

## దేశం కోసం పోరాడే వీరమరణం పొందిన
# మురళి నాయక్ కు జోహార్లు


**హిందూపురం మే 10సూర్య న్యూస్ :** భారతదేశ సరిహద్దుల్లో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న కాల్పులలో నిన్నటి రోజున దేశం కోసం పోరాడి వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఫోటో కు పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్య దర్శి బాబావలి మాట్లాడు





తూ జిల్లా లో పెనుగొండ నియోజకవర్గ గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ నిన్నటి రోజున భారతదేశ పాకిస్తాన్ దేశాల మధ్య జరిగినటువంటి కాల్పులలో మరణించిన వీర జవాన్ నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు,దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ ఒక చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు,మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు, గత కొన్ని రోజుల క్రితం భారతదేశంలోని కాశ్మీర్లో పహల్గామలోని పర్యాటకులు సందర్శిస్తున్న సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులను మతం పేరు తెలుసుకొని హిందువులన్న వాళ్ళందరినీ కూడా చంపేశారని తెలిపారు,, దాంతో భారత దేశంలోని సైన్యం రెండు రోజుల క్రితం ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్తాన్ దేశంలో ఉగ్రవాదులు ఏర్పాటు చేసుకున్న సావర్థాలపై కాల్పులు జరిపి దాడులు చేశారని తెలిపారు ఆ దాడులలో భారతదేశ సైన్యం పాకిస్థాన్లోని సామాన్య ప్రజలను ఎవరిని కూడా చంపకుండా కేవలం ఉగ్రవాదులు ఏర్పాటు చేసుకున్న సావర్థాలను ఉగ్రవాదులను మాత్రమే చంపారని తెలిపారు, కానీ పాకిస్థాన్లోని ప్రధానమంత్రి ఆ దేశంలోని మంత్రులు మరణించిన ఉగ్రవాదుల అంతక్రియలను నిర్వహించడంతో ఆ దేశంలో ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్నారని తెలిపారు, ప్రపంచంలోని చాలా దేశాలు భారతదేశానికి సపోర్ట్ చేస్తున్నారంటే పాకిస్తాన్ దేశం ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని తెలిపారు,పాకిస్తాన్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఆ దేశంలోని మంత్రులు కవ్వింపు చర్యలు, కాల్పులు యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు.పాకిస్థాన్లోని ఉగ్రవాదులను చంపితే పాకిస్తాన్ దేశంలోని సైన్యం నిన్నటి రోజున రాత్రి డ్రోన్లు పైలెట్లతో భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలపై బాంబుల వర్షం కురిపించడం దీనిని రెచ్చగొట్టేటువంటి పద్ధతుల్లో ఉందన్నారు, భారతదేశ సైన్యం అనుకుంటే పాకిస్థాన్లోని నర మానవుడు కూడా ఉండకుండా చేసేటువంటి శక్తి సామర్థ్యం భారత దేశ సైన్యానికి ఉంది కానీ భారతదేశ అలా చేసేటువంటిది కాదు కేవలం ఆ దేశంలో ఉన్నటువంటి ఉగ్రవాదులను మాత్రమే అంతం చేయాలన్న లక్ష్యంతో వాళ్ళు ఏర్పాటు చేసుకున్న సామర్థ్యాలను మాత్రమే దాడులు చేసి వారిని చంపారని తెలిపారు,పాకిస్తాన్ ఈ దాడులు ఆపకపోతే భవిష్యత్తులో ఆ దేశం ఇబ్బందులు పడే పరిస్థితికి ఉంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి యుద్ధానికి రాజకీయాలు అతీతంగా భారతదేశంలోని ప్రజానికమంతా కూడా భారత దేశ సైన్యానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు, ఈరోజు మనం మూడు పూట్ల తిండి తింటూ 24 గంటలు మనశ్శాంతిగా ఉంటున్నామంటే మన దేశం కోసం వీరోచితంగా పోరాడుతూ కాపలాగా ఉంటున్నటువంటి సైన్యం వల్లే అని పేర్కొన్నారు, పాకిస్తాన్ ఉగ్రవాదులను తరిమికొట్టాలని డిమాండ్ చేశారు, నిన్నటి రోజున జరిగినటువంటి దేశ సరిహద్దులలో కాల్పులలో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి, జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్, హర్ష కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి భగత్ పి డి ఎస్ యూ నాయకులు సాయిరాం, జగదీష్, అభి, సయ్యద్, బాబా, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను...
# ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి మే 10సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ గండేపల్లి వెలుగు భవనంలోనూ ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూప్రారంభించారు. గండేపల్లి లో జరిగిన కార్యక్రమానికి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఇదే కూటమి ప్రభుత్వం విధానమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రతి ఒక్క మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు నెలలపాటు శిక్షణ వారందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,





బిజెపి దాట్ల కృష్ణ వర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కన్నబాబు, ఘాజింగం సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, చలగళ్ల దొరబాబు, పైడిపాల సూరిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, బుసాల విష్ణుమూర్తి, శిలామంతుల వీరబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, దాపర్తి సీతారామయ్య, జగ్గంపేట, గండేపల్లి ఎంపీడీవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# యుద్ధ వీరుడా జోహార్లు

**చౌడేపల్లి మే 10 సూర్య న్యూస్ :** యుద్ధ క్షేత్రంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్.సత్యసాయి జిల్లాకు చెందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని.రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్. మాట్లాడుతూ దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

### బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్

**మహబూబాబాద్ మే 10 సూర్య న్యూస్:** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు జరుపుతున్న యుద్ధాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడితో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని,ఆ బాధతో దేశం మొత్తం కన్నీరు పెట్టుకుందని అన్నారు.ఆ దాడికి ప్రతీకారంగా దేశ సాయుధ దళాలు ఉగ్రవాదుల స్థావరాల నిర్మూలనకు ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులకు పాల్పడటం చూసి దేశ ప్రజలు సంతోషిస్తున్నారని అన్నారు. భారత్,పాక్ దేశాల మధ్య జరిగిన భీకర యుద్ధంలో తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని,సాయుధ దళాల పోరాట పటిమ దేశ ప్రజలకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు.భారత సైన్యం చేతిలో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో అంతం కావాలని ఆకాంక్షించారు.



### క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్లు అందజేసిన

# తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట మే 10 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న




జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలకు కిట్లను కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ఐటీ టీం నాలుగు రోజులు క్రితం అందజేశారు. ఆ సభ్యత్వ కిట్లు ను ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అయా క్రియాశీలక సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి క్రియాశీలక సభ్యులకు ఐదు లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారని ఇది రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ రాజకీయ పార్టీ చేయడం లేదని, ఇంత మంచి కార్యక్రమం తీసుకున్న పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వాకెట్లను అన్ని గ్రామాలకు పంపించడం జరిగిందని కాబట్టి ఆయా క్రియాశీలక వాలంటీర్లు ప్రతి క్రియాశీలక సభ్యులకు అందజేయాలని కోరారు.

### ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో

## వీర జవాన్ మురళి నాయక్ కు ఘననివాళి

**కాకినాడ బ్యూరో మే 10సూర్య న్యూస్** భారత్-పాకిస్తాన్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిలో వీరమరణం పొందిన భరతమాత ముద్దుబిడ్డ శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం, కళ్ళి తాండ గ్రామానికి చెందిన మురళి నాయక్ కి ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అనుచరులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లు దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం మరిచిపోలేని ఘట్టమని ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. మురళి నాయక్ త్యాగానికి పుష్పాంజలి సమర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన సాహసం మరియు వీరత్వాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డి వై మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,న్యూటన్ ఆనంద్,గింజాల శ్రీనివాస్,చింతపల్లి అర్జున్,బండి నరేంద్ర, ముత్యాల అనిల్, యాళ్ల చక్రవర్తి, బర్ల శ్రీనివాస్, సూరిబాబు,కళ్యాణి రమేష్, రవి, నాని వాసు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.




## బావిలో గుర్తు తెలియని వ్యక్తి శవం

**జగ్గయ్యపేట మే10 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు గ్రామంలో నూతలపాటి అంజి వ్యవసాయ బావిలో గుర్తుతెలియని 35 నుండి 40 సంవత్సరాలగల గుర్తుతెలియని మగ వ్యక్తి శవాన్ని శనివారం గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారమిచ్చారు.అతని ఎత్తు సుమారు 5 అడుగులు.రంగు చామన ఛాయా, మాసిన గడ్డం,శరీరంపై తెల్లని చొక్కా దాని మీద గోధుమ గోధుమ రంగు టీ షర్టు ఉంది.ఎవరైనా గుర్తు పట్టిన వారు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కు రావాలని ఎస్సై అర్జున్ తెలియజేశారు.



# భారతీయ ముస్లిం లు ప్రాణ త్యాగాలకు సిద్ధం ముస్లిం ఐక్య వేదిక

**హిందూపురం మే 10 సూర్య న్యూస్:** స్థానిక ప్రెస్ క్లబ్ లో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన ఆపరేషన్ సిందూర్ కు సంఘీభావం గా గోరంట్ల వాసి భారత సైనికుడు మురళీ నాయక్ వీరమరణం కు సంతాప కార్యక్రమం నిర్వహించారు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షత న ఈ కార్యక్రమం నిర్వహించారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ పాకిస్తానీ తీవ్ర వాదుల అమానుష మారణ కాండ ను ప్రపంచం అసహ్యించు కొంటుందని ఏ మతమూ ఇలాంటి అమానుష మారణ కాండను ఆమోదించదని మొహమ్మద్ ప్రవక్త యుద్ధ నీతులలో బాటసారులు. వృద్ధులు. పసిపిల్లలు. మహిళలు. చెట్లు. నీటి ఊటల పై దాడి చేయకూడదని సందేశాన్ని ఇస్తే ఈ పాకిస్తానీ దుర్మార్గులు నిరాయుధులు అయిన టూరిస్టులపై దాడి చేసి మానవత్వాన్ని మంట గలపారని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్ట కుండా ఆజాద్ కాశ్మీర్ స్వాధీనం ఒక్కటే మార్గమనిఆపరేషన్ సిందూర్ కు బాసటగా భారత దేశ రక్షణకు 40కోట్ల భారతీయ ముస్లిం లు ప్రాణ త్యాగాలకు సిద్ధం అని అన్నారు మౌలానా అబ్దుల్ మాలిక్ మౌలానా ఉస్మాన్ ఘనీ తదితరులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశ అభివృద్ధి కోసం దేశం లోని ముస్లిం సమాజం అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ దేశం వైపే ఉంటుందని ఎలాంటి త్యాగాల కు నైనా ముస్లిం సామాజిక వర్గం సిద్ధమని అన్నారు కార్యక్రమం అనంతరం యుద్ధం లో అమర వీరుడైన గోరంట్ల వాసి షహీద్ మురళీ నాయక్ అమర్ హై అ %శీ%టూ ర్యాలీ నిర్వహిస్తూ సద్భావన సర్కిల్ లోమురళీ నాయక్ చిత్ర పటానికి అశ్రు నివాళి అర్పిస్తూ జోహార్ మురళీ నాయక్ అంటూ నినదిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు సభ్యులు బాబా, హ్యూమనిజం అజమతుల్లా ఖాన్ ,313 ముజీబ్,హజ్ కమిటీ సభ్యులు డైమెండ్ బాబా,మౌలానా సాజిద్, ఎస్డీపీఐ జిల్లా నాయకులు అంజాద్ ,సెల్ ఫోన్ అసోషియేషన్,అల్ హింద్ ముజ్జు,మైనారిటీ నాయకులు అమానుల్లా, జహీర్,జహూర్, ముబారక్, మసీదుముతవల్లీ ముస్తఫా ఖాన్,అస్లాం, రఫీక్తదితరులు పాల్గొన్నారు.




### ఎరుకల బతుకులకు

# సడ్లపల్లె కథా పురస్కారం

**హిందూపురం మే 10 సూర్య న్యూస్:** గతంలో లాగే ఈ సంవత్సరం కూడా ప్రముఖ రచయిత చిదంబరరెడ్డి సడ్లపల్లె కథా పురస్కారంకోసం 2024 వ సంవత్సరంలో అచ్చయిన కథా సంపుటాలను ఆహ్వానించాడు.ప్రకటనకు స్పందించి దేశంలోని వివిధ ప్రాంతాల తెలుగు రచయితలు 50 కి పైగా కథా సంపుటాలను పంపి పోటీలో పాల్గొన్నారు. వారిలో చిత్తూరు జిల్లాకు చెందిన పలమనేరు బాలాజీ రాసిన ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాధలుఅనే పుస్తకానికి 10 వేల రూపాయల పురష్కారం దక్కింది.అదే విధంగా తెలంగాణారాష్ట్రం ఖమ్మ జిల్లాకు చెందిన శ్రీమతి స్వర్ణకిలారి నల్లబంగారం అనే కథల సంపుటికి ఐదు వేల రూపాయల ప్రోత్సాహక పురష్కారం లభించింది.ఈ పురష్కారాల ఎన్నికకు ఆచార్యరాచపాళెంచంద్రశేఖరరెడ్డి (అనంతపురం), గండేట గౌరునాయుడు (పార్వతీపురం), డా.దేవేంద్ర (హైదరాబాదు)న్యాయనిర్ణేతలుగా వ్యవహరించినారు.ఇదే సందర్భంగా ఎయిడ్స్ గురించి విస్తృత పరిశోధనలు చేసి ప్రజావైద్యుడుగా పేరుపొందిన డా.యనమదల మురళీకృష్ణ (కాకినాడ)కి తపన సహిత్యవేదిక సేవాపురష్కారం అందజేస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకుడు సడ్లపల్లె చిదంబరరెడ్డి తెలియజేశాడు. పురష్కార గ్రహీతలకు, న్యాయ నిర్ణేతలకు ధన్యవాదాలు తెలియ జేసిన సందర్భంగా స్థానిక రచయితలు సిద్ధగిరి శ్రీనివాస్, ఆంధ్రరత్న గంగాధర్, డా.అశ్వత్థనారాయణ, యువకవి గంగాధర్, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి, యన్.రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పురష్కార గ్రహీతలకు సన్మాన సత్కారాలు ఎప్పుడు ఏర్పాటు చేసేదీ తొందరలో ప్రకటన వెలువడుతుందని తెలిపారు.




### నూతన వేణుగోపాల స్వామి

# గుడి నిర్మాణానికి భూమి పూజ

**పేద్దవడుగురు మే 10 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఏ తిమ్మాపురం గ్రామంలో సరికొత్త పనికి శ్రీకారం చుట్టినట్లు గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. నూతన శ్రీకృష్ణుని గుడి నిర్మించ డానికి గతంలోనే నిర్ణయం తీసుకొని అస్తవ్యస్తంగా ఉన్న ఆ పరిసర ప్రాంతాలని 100 ట్రిప్పులకు పైన మట్టి తోలి చదును చేసి చెట్లు నాటడం జరిగిందని తెలియజేశారు భూమి పూజ కార్యక్రమం ముగియడంతో ఇకపై గుడి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని వీలైనంత తొందరగా నిర్మాణాన్ని పూర్తిచేయాలని నిర్ణయించుకున్నామని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అందరిని ఆహ్వానించి పెద్ద ఎత్తున సాంస్కృతిక పూజ అన్నదానది కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్ని సామాజిక వర్గాల గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని విజయవంతం చేసినట్లు తెలియజేయడం జరిగింది.



### కబడ్డీ ఉచిత శిక్షణను...

# ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట మే10 సూర్య న్యూస్ :** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నుండి ఉచితంగా కబడ్డీ కోచింగ్ క్యాంపును నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) ప్రారంభించారు. కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. క్రీడలపట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి, యువకుడు, యువతీ ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు.ఉచిత కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వాహకులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ పార్టీ అధ్యక్షుడు రాజా, కబాడీ కోచ్ శ్యామ్, కర్రసాము కోచ్ నరేష్, మహిళల కోచ్ రమ్య, అసిస్టెంట్ బ్యాడ్మింటన్ కోచ్ జీవన్, గాలం శ్రీను, బాల, కోటి,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# గుత్తి కోట అభివృద్ధికి నిధులు కేటాయించండి

### పురాతన కట్టడాలు పునర్నిర్మాణం చెయ్యండి
### రోప్ వే రహదారి ఏర్పాటు చెయ్యాలి
### గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై. రాజశేఖర్ రెడ్డి

**గుంతకల్లు/ గుత్తి మే 10 సూర్య న్యూస్ :** గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్ రెడ్డి గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గుత్తి కోట అభివృద్ధి కి నిధులు విడుదల చేసి పురాతన కట్టడాలను పునర్నిర్మాణం చెయ్యాలని ఎన్నోఏళ్ళుగా ఎదురు చూస్తున్న రోప్ వే నిర్మాణం చేపట్టాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం కోట అభివృద్ధికి నిధులు విడుదల చేయాలన్నారు.ఇప్పటికే పురాతన కట్టడాలను నిర్లక్ష్యం చెయ్యడం వలన అత్యంత విలువైన శిల్పకళా సంపద అధికారుల ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన కూలిపోతున్నాయి.కోటపైన ఉన్న 101 బావుల్లో ఇప్పటికే చాలా బావులు పూడ్చుబడ్డాయి చెట్లు మొలిచి ధ్వంసం అయ్యాయి.కనుక ఇప్పటికైనా రెండువేల సంవత్సరాల చరిత్ర 19 కిలోమీటర్ల కోటగోడ నీ అభివృద్ధి చేసి రహదారులు నిర్మించి పార్కులు ఏర్పాటు చేయాలన్నారు.కొటపైన కనీసం తాగడానికి నీళ్లుకూడ లేక యాత్రికులు ఇబ్బంది పడుతున్నారు. కనుక తక్షణం నీళ్లు కోట దగ్గర హరిత హొటల్ పార్కులు ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గోత్తికోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కాశి రావు, సీతారామిరెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ సైనికులు విజయం సాధించాలని

# ఆంజనేయస్వామి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**హిందూపురం మే 10సూర్య న్యూస్ :** స్థానిక సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర శాఖ మంత్రి ,జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనలు మేరకు బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన భారత్ పాకిస్తాన్ యుద్ధ వాతావరణ సమయంలో భారతదేశం సురక్షితం గా ఉండి విజయం సాధించాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి ,రమణ మూర్తి ,మేడికుర్తి హరి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జమ్మూ కాశ్మీర్ పర్యాటక ప్రాంతమైన పెహల్ గావ్ లో హిందువుల పైన జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి భారతదేశం పాక్ ఉగ్రవాదులు చంప చర్ల అనిపించేలా ఆపరేషన్ సింధూర్ విజయవంతం గా చేసి దాదాపు 100 మంది పైన ఉగ్రవాదులను హతమార్చడం జరిగినది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వం భారతదేశ వైపు డ్రోన్లు పంపించి జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో చిన్నారులను మహిళలను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరుపుతూ యుద్ధం వాతావరణం నెలకొల్పింది, ఇటువంటి యుద్ధం సమయంలో భారతదేశ త్రీదలాల సైనికులకు, భారతదేశ ప్రజలందరికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, సమర్థవంతంగా పాకిస్తాన్ ఎదుర్కొంటున్నటువంటి ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ప్రసాదించి భారతదేశం అనుకున్నది సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. మరియు నిన్న పాకిస్తాన్ సైనికులు చేసిన దాడిలో మన సత్యసాయి జిల్లా వాసి ఆర్మీ జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం జరిగినది ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని తెలియజేశారు వారి మరణం వృధా కాకుండా కచ్చితంగా పాకిస్తాన్ దీనికి మూల్యం చెల్లించుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ నాగరాజు,మారెమ్మ దేవస్థానం ప్రెసిడెంట్ లక్ష్మి,బిజెపి పట్టణం ప్రధాన కార్యదర్శి రవి,పాపన్న,ఆర్ హెచ్ పి నాగేంద్ర,లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కుమార్ శంకరమ్మ,ఉష , పుర ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీశైలాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి తీర్థయాత్ర

# పూర్తి సంతృప్తినివ్వాలి

**ఉద్యోగులందరూ జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి**

**విధినిర్వహణలో పారదర్శకత ఉండాలి**

**పనులలో పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలు ఉండాలి -కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు**





**శ్రీశైలం(దేవస్థానం) మే 10 సూర్య న్యూస్ :** శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తమ తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అన్నారు. భక్తులకు వసతి కల్పన, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. ఆ విధంగా సిబ్బంది అందరు కూడా కృషి చేయాలన్నారు. పరిపాల నాంశాల పరిశీలనలో భాగంగా శనివారం రోజున కార్యనిర్వహణాధికారి దేవస్థాన పరిపాలనా సంబంధి అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ విభాగాధికారులందరు కూడా ఎప్పటికప్పుడు వారివారి విభాగాల సిబ్బందికి తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు. ఏ ఉద్యోగి కూడా తన విధినిర్వహణలో అలసత్వంతో ఉండకూడదన్నారు. ఉద్యోగులందరు కూడా జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా ఆయా మౌలికసదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగంవారు శాస్త్రీయ ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంశాలఅన్ని నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియలును వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఆయా పనులలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో మరిన్ని శౌచాలయాలను నిర్మించాలన్నారు. విమానశ్రయాలలో ఉండేవిధంగా ఈ శౌచాలయాలు ఉండాలన్నారు. అనంతరం ఇటీవల పూర్తి చేయబడిన ఇంజనీరింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, సమీపభవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. అన్నప్రసాదవితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలన్నారు. ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో ప్రతీ వంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భక్తులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం క్షేత్రపరిధిలోని పంచమఠాలు, మల్లమ్మమందిరం, గో సంరక్షణశాల, ఉద్యానవనాలు మొదలైనవాటిని దర్శించేవిధంగా భక్తులలో మరింత అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఉద్యానవనాలలో కూడా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఉద్యానవనాలలోని నడకదారులలో బండపరుపులకు అవసరాన్నిబట్టి మరమ్మతులు చేయాలన్నారు. ఉద్యానవనాల చుట్టూ ఉన్న కటాంజనాలకు ఎప్పటికప్పుడు పెయింటింగ్ పనులు చేపడతుండాలన్నారు. ఆయా ఉద్యానవనాలలో మరియు తోటలలో మరిన్ని వృక్షజాతులను, ఔషధమొక్కలను, పండ్లమొక్కలను నాటాలన్నారు. ముఖ్యంగా శ్రీస్వామి అమ్మవార్లకు కైంకర్యానికి వినియోగించే పూలమొక్కలను అధికసంఖ్యలో నాటాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో బిల్వం మొక్కలను ఎక్కువగా పెంచాలన్నారు. రాబోవు వర్షాకాలం ముగిసేలోగా క్షేత్రంలో కనీసం 3వేల మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మొక్కలునాటే కార్యక్రమం ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. దేవతావృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, పూలమొక్కలు, పండ్లమొక్కలు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో వాటేవిధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా మొక్కలు నాటాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ మొత్తం మొక్కలలో 30శాతం మేరకు దేవతావృక్షాలను నాటాలన్నారు. క్షేత్రపరిధిలోని పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలలో నీడనిచ్చే చెట్లు నాటాలన్నారు. వలయరహదారికి ఇరువైపులా కూడా మరిన్ని నీడనిచ్చే మొక్కలను నాటాలన్నారు. రుద్రాపార్కులోని ఏకశిలా రుద్రదేవుని విగ్రహం ఎదురుగా రాతినందిని నెలకొల్పేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యానవనాలలో చిన్నపిల్లలు ఆడుకునేందుకు మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యానవనాలలో తిరగలి, రోకలి, కవ్వం, సన్నెకల్లు మొదలైన గృహోపకరణాల నమూనాలను ఉద్యానవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. దీనివలన మన పూర్వజీవనాధారాలపై చిన్నపిల్లలలో అవగాహన కలుగుతుందన్నారు. గోశాలలో శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనివలన గోశాలలో పవిత్రత వాతావరణం నెలకొంటుందన్నారు. ముఖ్యంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులను వేయించాలని ఆదేశించారు. గోవుల సంరక్షణకు అవసరమైన ఔషధాలన్నింటిని తగినతంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ. అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

**పుట్టపర్తి రూరల్ :** ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.




సత్యసాయి జిల్లా అధ్యక్షులు కే శ్రీనివా సులు అధ్యక్షతన ఈ నిరసన ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే అశోక్ కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ గత ప్రభుత్వ విధానంలోనే కొనసాగుతున్నది దీనికి నిరసనగా ఈరోజు కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. తొమ్మిది రకాల పాఠశాల విధానాన్ని ఏపీటీఎఫ్ వ్యతిరేకిస్తుంది ప్రతి గ్రామీణ ప్రాంతాల్లోనూ ఒకటి నుంచి ఐదు తరగతిలో కొనసాగించాలి. ప్రధాన కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఇంత వరకు రద్దు చేయకుండా రకరకాల సమీక్షలు చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు విద్యా శాఖతో ఆడుకుంటున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ పాఠశాల మూడు కిలోమీటర్లదూరంలో హై స్కూలు కొనసాగించాలి. గౌరవాధ్యక్షుడు పివి మాధవ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యం లేకపోవడం చాలా దురదృష్టకరం, కావున తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని తెలియజేయడం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల మాట్లాడుతూ ఇంతవరకు పి ఆర్ సి కమిటీ నియమించలేదు వెంటనే ప్రభుత్వం పిఆర్సి కమిటీని నియమించాలని, పెండింగ్ డి ఏ ల ను ప్రకటించాలని సబ్ కమిటీ నెంబర్లు నారాయణ,నాగరాజు సుధాకర్ రెడ్డి, రఫీ,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శివ, వెంకట్ నాయుడు,కిలారీ హరి ప్రసాద్,వెంకటరమణ నాయక్,ఈశ్వరప్ప, సేవినాయక్ ,చంద్రమౌళి, నాగేంద్ర మొదలైన కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోండి

**దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల/డోన్ మే 10సూర్య న్యూస్:** పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కేంద్రీయ విద్యాలయ అధికారులను ఆదేశించారు. శనివారం డోన్ పట్టణంలో ఐటిఐ కాలేజీలో ఈ ఏడాది నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి అవసరమయ్యే తాత్కాలిక భవనాలను పరిశీలించారు. డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ భవనాలు నిర్మాణంలో లేనందువల్ల తాత్కాలి ఏర్పాటుకు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, టాయిలెట్లు త్రాగునీటి వసతి ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. డోన్ పట్టణ సమీప ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి గుర్తించిన 9.5 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత స్థలంలో విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం - జిల్లా కలెక్టర్**

అనంతరం డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న దొరపల్లిగుట్టలో నిర్మించనున్న హౌసింగ్ కాలనీ కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ కాలనీలో 1554 గృహాలు మంజూరు కాగా 766 మంది లబ్ధిదారులు గృహాలు పూర్తి చేసుకున్నారని హౌసింగ్ ఏఈ కలెక్టర్ కు నివేదించారు. గుట్టపై గృహాలు మంజూరు కావడం వల్ల త్రాగునీటి వసతి, రహదారి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. వాటర్ గ్రిడ్ ద్వారా పైప్ లైన్ వేసి శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వసతితో పాటు రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మిగిలిన లబ్ధిదారులు ముందుకు వచ్చి గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పిఠాపురం అనాథ పిల్లలకు

# జీతం రాసిచ్చేసిన పవన్

**కాకినాడ బ్యూరో / పిఠాపురం మే10సూర్య న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన నెల వారీ జీతాన్ని పిఠాపురం పేద పిల్లలకు రాసిచ్చేశారు. ఒక్కొక్కరికీ నెలకు రూ. 5వేల చొప్పున సాయం ఇవ్వాలని నిర్ణయించారు. ఇంకా మిగిలిన వేతనం వారి బాగోగులకే



కేటాయిస్తారు. పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలతో పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని అనుకున్నానని కానీ జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను. వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం వారి చదువులకు ఖర్చు చేయాలనుకున్నానని తెలిపారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే ప్రజా సమస్యల కోసం వ్యక్తిగత ఆదాయాన్ని ఖర్చుపెడుతూ వస్తున్నారు. ఇప్పుడు వేతనం కూడా అనాథ పిల్లల కోసం కేటాయిస్తున్నారు వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన వారు బంధువుల వద్ద ఉన్నా వారి కోసం సాయం చేయనున్నారు. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి తన జీతాన్ని వినియోగిస్తానని పవన్ తెలిపారు.

## ఆర్డీటీకి అన్నివిధాలా...

# అండగా ఉంటాం

**మంత్రి సత్యకుమార్ యాదవ్.**

**రాజకీయాలకు అతీతంగా ఆర్‌డీటీ సేవలు స్ఫూర్తిదాయకం**

**- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.**

**అనంతపురం :** పేదప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు, మంత్రి పయ్యావుల కేశవ్ గారితో కలసి అనంతపురంలో ఆర్‌డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గారిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డీటీ సంస్థ గత కొన్నేళ్లుగా అందిస్తున్న సేవలపై విశదంగా చర్చించారు. కరువు, పేదరికం ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల సాధికారత, ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సేవలు కొనసాగుతుండడం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి గారు ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారికి రాసిన లేఖ విషయాన్ని గుర్తుచేశారు. ఆ లేఖలో ఎఫ్‌సీఆర్ఏ (%ఖీజ=ూ%) రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం ఆర్‌డీటీ సంస్థకు మద్దతుగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఆర్‌డీటీ సంస్థను "ప్రైయర్ అప్రూవల్ కేటగిరీ" నుంచి తొలగించాల్సిన అవసరాన్ని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల కొరకు అవసరమైన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి త్వరితగతిన పంపించాలని మాంచో ఫెర్రర్ గారిని మంత్రులు కోరారు. ప్రజాసంక్షేమానికి ఉపయోగపడే పనులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సత్య కుమార్ గారు స్పష్టం చేశారు.

# బెంగుళూరు విమానాశ్రయం

**బెంగుళూరు :** ఆపరేషన్ సిం ధూర్ లో భాగంగా పాకి స్తాన్ యుద్ధంలో పెను కొండ నియోజకవర్గం గో రంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందారు. మురళి నాయక్ పార్థివ దేహాన్ని బెంగళూరు ఎయిర్ పోర్ట్ నందు సైనిక అధికారులు నుంచి సైనిక వందనం స్వీకరించిన అనంతరం అధికార లాంచనాలతో పార్థివ దేహాన్ని సైనిక అధికారులతో కలసి తీసుకువస్తున్న లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ

# మిర్యాలగూడలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**కళాభారతి ఆడిటోరియంలో మున్సిపల్,రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ వివరణ**

**ఫ్లై ఓవర్ కింద చిరు వ్యాపారులకు సమీకృత మార్కెట్ నిర్మాణ,అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన**








**మిర్యాలగూడ టౌన్ మే 10 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. గతంలో చేపట్టిన,చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. రామచంద్రగూడెం వై జంక్షన్,తడకమల్ల ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదకరంగా మారిన ఫౌంటెన్ లు,నూతనంగా మంజూరైన ఫ్లై ఓవర్లు నిర్మించాల్సిన ప్రదేశాలను పరిశీలించారు. హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద చిరు వ్యాపారులకు నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. కళాభారతి ఆడిటోరియంలో మున్సిపల్,రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అభివృద్ధి పనుల పేరిట గతంలో జరిగిన అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవినీతిపై పూర్తి విచారణ చేపడతామని, పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ సమస్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమస్యలను వివరించిన మొట్టమొదటి ఎమ్మెల్యే మీరే అంటూ కలెక్టర్ బత్తుల లక్ష్మారెడ్డిని అభినందించారు. డంపింగ్ యార్డ్ తో సమీపకాలనీ ప్రజలు తీవ ఇబ్బందులు తొలగించేందుకు పట్టణానికి సుదూర ప్రాంతంలో స్థల సేకరణ జరపాలంటూ ఆదేశించారు. అధునాతన ట్రీట్మెంట్ ప్లాంట్ తో కూడిన డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్,ఆర్టీసీ కాంప్లెక్స్,రోడ్డు వెడల్పు కు ఇబ్బందికరంగా మారిన న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు స్థానిక అధికారులు పూర్తి వివరాలతో ప్రతిపాదనను పంపినట్లయితే లీగల్ సెల్ ద్వారా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. గతంలో నిర్మించిన ఫౌంటెన్లు కారణంగా జరిగిన ప్రమాదాల వివరాలు అందచేసినట్లయితే.ఆ స్థానంలో పునర నిర్మాణం జరిపి ప్రమాద నివారణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న ఎత్తిపోతల పథకాల పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి,కుందూరు జైవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలసి కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.